

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 213 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 11 డిసెంబర్ 2025 | వెల : 4/-

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

- రాహుల్‌పై అమిత్ షా తీవ్ర ఆగ్రహం
- లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం
- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ
- గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా



## ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు

దేవుళ్ళ మీద ఒట్టేసి మరీ సీఎం రేవంత్ మోసం చేశాడు

రూ. 2 లక్షల రుణ మాఫీ కావాలంటే రూ. 50 వేల కోట్లు కావాల్సి ఉంటుంది

రూ. 12 వేల కోట్లతో కేవలం 25 శాతం మందికి మాత్రమే రుణ మాఫీ చేశారు.



**సిరిసిల్ల**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని.. అందుకోసం అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? అని వారు ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బుధవారం సిరిసిల్లలో కేటీఆర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేవుళ్ళ మీద ఒట్టేసి మరీ సీఎం - మిగతా3లో




### రైలు టికెట్ ధరలు మనదగ్గరే తక్కువ

- "పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి
- అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి ఐదు నుంచి పది శాతం మాత్రమే
- గతేడాది దాదాపు రూ.60వేల కోట్లు రాయితీల కోసం అందించాం.
- రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

## స్టార్టప్‌లకు కేంద్రంగా హైదరాబాద్

- ఉత్తుత్తి మాటలు చెప్పను..
- చీడ పడితే ఏ మందు కొట్టాలో తెలుసు
- "ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చా
- ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి
- నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది
- సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు
- ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు



**హైదరాబాద్**

గుండెల నిండా అభిమానం నింపుకొని ఓయూకు వచ్చానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఓయూ అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు ప్రకటించారు. "ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చా. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా - మిగతా3లో



### పూర్తి డేటాతో రండి'.. ఇండిగో సీఈవోకు డీజీసీఏ ఆదేశం

ఇండిగో వ్యవహారంపై దర్యాప్తు కోసం డీజీసీఏ ఇప్పటికే నలుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు

కమిటీ నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ ఇప్పటికే వెల్లడి

ఇటీవలి అంతరాయాలకు సంబంధించిన సమగ్ర డేటా, అప్‌డేట్‌లు, పూర్తి నివేదికతో రావాలి"

## నెలాఖరులోగా కార్పొరేషన్ చైర్మన్ పదవుల భర్తీ



**హైదరాబాద్**

నెలాఖరులోగా కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులు భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని చెప్పారు. ఈ సమ్మిట్‌పై భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. సమ్మిట్‌లో ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయని తెలిపారు. కంపెనీల ప్రొఫైల్ చూడకుండా ఒప్పందాలు జరగవన్నారు. ఫ్యూచర్ సిటీ.. ప్రపంచస్థాయి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని చెప్పారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలన.. మా రెండేళ్ల పాలనపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## 890 గ్రామాల్లో ఏకగ్రీవం

బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నాం

పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుంది

తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి

ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశాం

సీఎం రేవంత్‌పై ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన ఫిర్యాదును పరిశీలిస్తున్నాం: ఎస్ఈసీ రాణి కుమిదిని



**హైదరాబాద్**

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గురువారం జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని తెలిపారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ.. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో - మిగతా3లో



### భారతీయుల ఆహారంలో పెద్ద లోపం ఇదే!

- తాజా అధ్యయనంలో వెల్లడి
- భారతీయుల ప్రోటీన్‌లో దాదాపు సగం బియ్యం, గోధుమల నుంచే
- ఇది నాణ్యత లేని ప్రోటీన్ అని అధ్యయనంలో వెల్లడి
- కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాల వాడకం చాలా తక్కువ
- నూనె, ఉప్పు, చక్కెర వినియోగం ప్రమాదకర స్థాయిలో పెరుగుదల
- పదేళ్లలో 40 శాతం తగ్గిన చిరుధాన్యాల వాడకం

# మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

లోక్‌సభలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.



లోక్‌సభలో ఎస్ఐఆర్‌పై చర్చకు అమిత్ షా భయపడుతున్నారు. మొదటిసారి ఈసీకి పూర్తి ఇమ్యూనిటీ ఇచ్చారు. హర్యానాలో 19 లక్షల నకిలీ టోర్లు ఉన్నారు. ఓట్ల చోరీ వ్యవహారంలో నా ఆరోపణలకు జవాబివ్వగలారా? చర్చకు సిద్ధమా? అని రాహుల్ అన్నారు. దీనికి అమిత్ షా స్పందిస్తూ..

నేను ఎప్పుడు మాట్లాడాలో.. ఎలా మాట్లాడాలో ఎవరూ నిర్ణయించలేరు. వాళ్లకు(రాహుల్‌ను ఉద్దేశించి..) కాస్త సహనం ఉండాలి. అన్ని ప్రశ్నలకు జవాబిస్తా. ధైర్యంగా ఉండాలి. రాహుల్ గాంధీ ఓట్ చోరీ పేరిట హైడ్రోజన్ బాంబు వేశారు. హర్యానాలో నకిలీ ఓటర్లు ఉన్నారని అంటున్నారు. కానీ, అక్కడ ఎలాంటి నకిలీ ఓటర్లు లేరు.

నెహ్రూ హయాంలోనే ఓట్ చోరీ జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు మెజారిటీ వచ్చినా.. నెహ్రూనే ప్రధాని అయ్యారు. ప్రధాని విషయంలో నెహ్రూ ఓట్ చోరీకి పాల్పడ్డారు. అలహాబాద్‌లో ఇందిరా గాంధీ ఓట్ చోరీకి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సోనియా గాంధీ భారత పౌరురాలు కాకముందే ఓటేసి ఓట్ చోరీ చేశారు. విపక్షంలో ఉన్నప్పుడు ఏనాడూ మేం ఈసీని తప్పుబట్టలేదు" అని అమిత్ షా అన్నారు.

ఈ క్రమంలో నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ ఎంపీలపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధమైన సంస్థ. సీఈసీని ఎన్నుకునే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా ఉంటారు. ఓటర్ల సవరణ బాధ్యత ఎన్నికల సంఘానిదే. ఎస్ఐఆర్ ప్రక్రియ తాము మొదలు పెట్టిందేం కాదని.. ఏనాటి నుంచో కొనసాగుతోందని.. అలాంటప్పుడు దీనిపై చర్చే అనవసరం అని అన్నారాయన. చివర్లో.. భారత్‌లోని విదేశీ ఓటర్లను ఏరిపారేయాల్సిన అవసరం ఉందని షా వ్యాఖ్యానించారు.

# ఇక రైల్వే వంతు!

విమానయాన రంగంలో ఇటీవల చోటుచేసుకున్న సంక్షోభం ఎంతటి గందరగోళానికి, నష్టానికి దారి తీసిందో తెలిసిందే. పైలట్ల విషయంలో రెస్ట్ రూల్స్ అమల్లోకి రావడం.. దాంతో కొరత తలెత్తి విమాన సర్వీసులు ఆగిపోవడం(కృత్రిమ కొరత సృష్టించారనే ఆరోపణలున్నాయ్).. చివరకు తాత్కాలికంగా ఆ రూల్స్‌ను కేంద్రం వెనక్కి తీసుకోవడం.. చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఇప్పుడు ఆ ఫోకస్ భారతీయ రైల్వే వైపు మళ్లే అవకాశం కనిపిస్తోంది.

దేశవ్యాప్తంగా రైళ్లను నడిపే లోకో పైలట్లు తమకూ విశ్రాంతి అవసరమనే గళం వినిపించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో కోట్లాది ప్రయాణికుల భద్రతను ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. "రైల్వేలో ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వస్తోంది. కానీ, మేం తీసుకునేది అతికొద్ది విశ్రాంతి. చేసేది 14 నుంచి 23 గంటలపాటు నిరంతరంగా పని. ఇలాంటి దీర్ఘకాలిక డ్యూటీలు అలసటను పెంచి, ఏకాగ్రతను తగ్గిస్తాయి. ఫలితంగా.. లక్షల మంది మంది ప్రయాణికుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అందుకే ఎఫ్ఆర్ఎంఎస్ ఆధారంగా డ్యూటీ అవర్స్ పరిమితులు అమలు చేయాలి" అని లోకోపైలట్లు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం రైల్వేలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా, రైళ్లను నడిపే పైలట్లపై ఒత్తిడి తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోంది. యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో కఠిన డ్యూటీ అవర్స్‌పై పరిమితులు ఉన్నాయి. భారతదేశంలో మాత్రం రైల్వేలో అలాంటివేం లేకపోవడంతో వాళ్ల ఆందోళనను తీవ్ర తరం చేస్తోంది. ఒకవైపు భారతీయ రైల్వేస్ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండగా.. మరోవైపు లోకో పైలట్లకు సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల మానవ తప్పిదాలు జరిగే అవకాశం లేకపోలేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**డిమాండ్లు:**

భద్రతాపరమైన నియమాలు.. లోకో పైలట్లకు అలసటను తగ్గించే విధానాలు, నియమాలు అమలు చేయాలి.

రోస్టర్.. షిఫ్టులను శాస్త్రీయంగా, సమయపూర్వకంగా కేటాయించాలి.

వారంతాపు విశ్రాంతి.. వారానికి కనీసం ఒక విశ్రాంతి రోజు తప్పనిసరిగా ఇవ్వాలి.



**పోలిక సబబేనా?..**

విమానయానం.. రైల్వే.. ఈ రెండు రంగాల్లో పైలట్లు, లోకో పైలట్ల అలసట, దీర్ఘకాలిక డ్యూటీలు, విశ్రాంతి లేకపోవడం వల్ల ప్రయాణికుల విషయంలో భద్రతా సమస్యలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. మొదటి నుంచి పైలట్ల విశ్రాంతి నియమాలను పాటించకపోవడం వల్ల విమానయాన రంగంలో పెద్ద సంక్షోభం ఏర్పడింది. కానీ, ఇదే సమస్య రైల్వేలోనూ ఎన్నో ఏండ్ల నుంచి కొనసాగుతోందని ఏఐఎల్ఆర్ఎస్ఏ చెబుతోంది.

ప్రభుత్వ రంగ ఉద్యోగుల ఆందోళనలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటారు. అదే ప్రైవేట్ కార్పొరేషన్లు (ఇండిగో వంటి సంస్థలు) భద్రతా నియమాలను పాటించకపోతే.. ప్రభుత్వం వారికి తలొగ్గుతుంది అని కొందరు లోకో పైలట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దశాబ్దాలుగా..**

రోజుకు 6 గంటల డ్యూటీ పరిమితి. ప్రతి డ్యూటీ తర్వాత 16 గంటల విశ్రాంతి. వారానికి ఒక కంపల్సరీ రెస్ట్.. డిమాండ్‌లను 1970 నుంచే ఏఐఎల్ఆర్ఎస్ఏ వినిపిస్తోంది. 80-90 మధ్య కాలంలో నిరంతర ఆందోళనలు జరిగాయి. కాస్త గ్యాప్ తర్వాత.. 2000 సంవత్సరం నుంచి మళ్లీ ఉద్యమాలు జరిగాయి. 2024 అక్టోబర్‌లో దేశవ్యాప్త నిరసన నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద వేలాది లోకో పైలట్లు సమావేశమై, రైల్వే బోర్డుకు మెమోరాండం సమర్పించారు. అయినా చలనం లేకపోవడంతో.. ఇప్పుడు ఇండిగో సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ కేంద్రంపై ఒత్తిడి పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

"లోకో పైలట్ల ఆందోళనలు ప్రజల భద్రతకు సంబంధించిన కీలక హెచ్చరికగా భావించాలి. రైల్వే మంత్రిత్వ శాఖ తక్షణమే కొత్త నియమాలు, విశ్రాంతి విధానాలు అమలు చేయకపోతే, రైళ్ల భద్రతకు పెద్ద ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. విమానయాన రంగంలో జరిగిన సంక్షోభం తర్వాత, రైల్వేలోనూ ప్రయాణికుల ప్రాణాలను కాపాడే చర్యలు అత్యవసరం" అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# విజయ్ ర్యాలీలో గర్జించిన లేడీ సింగం

కరూర్ విషాదం నేపథ్యంలో.. టీవీకే సభలు, ర్యాలీలకు షరతులు, పరిమితులతో నిర్వహించుకునేందుకు అనుమతిస్తున్నారు. ఈ క్రమంలో.. తాజాగా పుదుచ్చేరిలో జరిగిన విజయ్ ర్యాలీ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. పరిమిత సంఖ్యలో కార్యకర్తలు(అభిమానుల్ని) అనుమతించడంతో కొందరు బలవంతంగా లోనికి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. ఆ సమయంలోనే లేడీ సింగం గర్జించింది.. మంగళవారం ఉదయం ఉప్పలం ఎక్స్‌పో గ్రౌండ్ వద్ద విజయ్ ర్యాలీ జరుగుతున్న సమయంలో టీవీకే నేత బస్సీ ఆనంద్.. బారికేడ్ల వద్దకు వచ్చి "లోపల స్థలం ఉంది.. రండి..' అంటూ జనాల్ని లోపలికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఐపీఎస్ అధికారిణి ఇషా సింగ్ వెంటనే ఆయన చేతిలో ఉన్న మైక్‌ను లాగిపడేశారు. 40 మంది ప్రాణాలు పోయాయి కదా.. మళ్లీ అలాంటి పరిస్థితులు కావాలనుకుంటున్నారా? అని ఆయన్ని ఆమె నిలదీశారు. ఈ క్రమంలో.. అనుమతించిన సంఖ్యకు మించి ఒక్కరినీ కూడా లోపలికి అనుమతించబోమని కుండబద్ధలు కొట్టారామె. దీంతో.. ఆయన మౌనంగా చూస్తూ ఉండిపోయారు. కరూర్ ఘటన తర్వాత పుదుచ్చేరి పోలీసులు కఠిన నియమాలు అమలు చేశారు. రోడ్షోకు అనుమతి లేదు, ప్రజల సంఖ్యను 5,000కి పరిమితం చేశారు. %ు=% కోడ్ పాస్ ఉన్నవారికే ప్రవేశం ఇచ్చారు. అయితే అంత జాగ్రత్తలు పాటించినా కూడా ఓ వ్యక్తి



తుపాకీతో రావడం కలకలం రేపింది. ఇషాసింగ్(28) 2020లో యూపీఎస్సీ ఆల్ ఇండియా 191 ర్యాంకర్. 2021 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఇషా సింగ్.. ప్రస్తుతం పుదుచ్చేరి పోలీస్ సూపరింటెండెంట్. ఆమె తండ్రి మాజీ ఐపీఎస్ వైపీ సింగ్(ముంబై పోలీస్? కమిషనర్‌గానూ పని చేశారు). తల్లి అభాసింగ్ లాయర్, సామాజిక కార్యకర్త. ఇషా సింగ్ నేషనల్ లా స్కూల్‌నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఐపీఎస్ కాకముందు.. లాయర్‌గా ప్రాక్టీస్ చేశారు.

## రైలు టికెట్ ధరలు మనదగ్గరే తక్కువ

ఇంటర్నెట్ డెస్క్: అభివృద్ధి చెందిన దేశాలు, పొరుగుదేశాలతో పోలిస్తే భారత్‌లోనే రైలు టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. వీటి ధరలు తక్కువగా ఉంచేందుకు గతేడాది రూ.60వేల కోట్లు సబ్సిడీ అందించామన్నారు. వయోవృద్ధులకు రైలు టికెట్ రాయితీని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అని కాంగ్రెస్ ఎంపీ ఎంకే విష్ణు ప్రసాద్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి ఈ సమాధానమిచ్చారు. "పొరుగు దేశాలతో పోలిస్తే మనదగ్గర రైలు టికెట్ ధరలు చాలా అందుబాటులో ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాల ధరల్లో ఇవి ఐదు నుంచి పది శాతం మాత్రమే. గతేడాది దాదాపు రూ.60వేల కోట్లు రాయితీల కోసం అందించాం. తద్వారా ప్రయాణికుల టికెట్ ధరలు అందుబాటులో ఉన్నాయి" అని రైల్వే మంత్రి వివరణ ఇచ్చారు. కరోనా విజృంభణ సమయంలో రైళ్లలో సీనియర్ సిటిజన్ ప్రయాణ టిక్కెట్ల రుసుములో ఇచ్చే రాయితీలను కేంద్రం ఎత్తివేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వాటిని పునరుద్ధరించలేదు.

## భారతీయుల ఆహారంలో పెద్ద లోపం ఇదే!



భారతీయుల ఆహారపు అలవాట్లపై ఓ అధ్యయనంలో ఆందోళన కలిగించే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశ ప్రజలు తమకు అవసరమైన ప్రోటీన్‌లో దాదాపు సగం బియ్యం, గోధుమ, రవ్వ, మైదా వంటి ధాన్యాల నుంచే పొందుతున్నారని తాజా నివేదిక స్పష్టం చేసింది. అయితే, ఇది నాణ్యత లేని ప్రోటీన్ అని, సులభంగా జీర్ణం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలసీ రీసెర్చ్ సంస్థ 'కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్' (సీఈఈడబ్ల్యూ) ఈ అధ్యయనాన్ని బుధవారం విడుదల చేసింది. దీని ప్రకారం, భారతీయులు సగటున రోజుకు 55.6 గ్రాముల ప్రోటీన్ తీసుకుంటున్నా, దాని నాణ్యతపైనే ప్రధాన ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, ఆహారంలో కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాల వాడకం చాలా తక్కువగా ఉండగా, వంట నూనెలు, ఉప్పు, చక్కెర వినియోగం అధికంగా ఉన్నట్లు తేలింది. "భారత ఆహార వ్యవస్థలో ఇదొక నిశ్శబ్ద సంక్షోభం. తక్కువ నాణ్యత గల ప్రోటీన్‌పై ఆధారపడటం, ధాన్యాలు, నూనెల ద్వారా అధిక కేలరీలు తీసుకోవడం, పోషకాలున్న ఆహారాన్ని తక్కువగా తినడం వంటివి తీవ్ర అసమతుల్యతకు దారితీస్తున్నాయి" అని సీఈఈడబ్ల్యూ ఫెలో అపూర్వ ఖండేల్వాల్ తెలిపారు. పేద, ధనిక వర్గాల మధ్య ఆహార వినియోగంలో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నాయని ఆమె వివరించారు. 2023-24 ఎన్ఎస్ఎస్ఓ సర్వే డేటా ఆధారంగా ఈ విశ్లేషణ చేశారు. గత దశాబ్ద కాలంలో జొన్నలు, సజ్జలు, రాగులు వంటి చిరుధాన్యాల వినియోగం ఏకంగా 40% పడిపోయిందని నివేదిక పేర్కొంది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్), పీఎం పోషణ్, అంగన్‌వాడీ వంటి ప్రభుత్వ పథకాలలో కేవలం బియ్యం, గోధుమలకే పరిమితం కాకుండా.. చిరుధాన్యాలు, పప్పులు, పాలు, గుడ్లు, పండ్లు వంటివి కూడా చేర్చాలని అధ్యయనం సిఫార్సు చేసింది.

## పూర్తి డేటాతో రండి'..
## ఇండిగో సీఈవోకు డీజీసీఏ ఆదేశం



**ఇంటర్నెట్ డెస్క్:** ఇండిగో విమాన కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయాలతో ఇటీవల లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సంస్థ సర్వీసుల్లో 10 శాతం కోత విధిస్తూ కేంద్రం ఇప్పటికే చర్యలు తీసుకుంది. ఈ క్రమంలోనే ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తమ ముందు హాజరుకావాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఇటీవలి పరిణామాలకు సంబంధించిన పూర్తి డేటాతో ఈ నెల 11న డీజీసీఏ కార్యాలయానికి రావాలని ఓ ప్రకటనలో తెలిపింది. "ఇండిగో సీఈవో, సంబంధిత విభాగాల సీనియర్ అధికారులు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డీజీసీఏ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరు కావాలి. ఇటీవలి అంతరాయాలకు సంబంధించిన సమగ్ర డేటా, అప్‌డేట్‌లు, పూర్తి నివేదికతో రావాలి" అని డీజీసీఏ ఆదేశించింది. విమాన సర్వీసుల పునరుద్ధరణబీ పైలట్లు, సిబ్బంది నియామకాల ప్రణాళికబీ పైలట్లు, క్యాబిన్ సిబ్బంది సంఖ్య వివరాలుబీ రద్దయిన విమానాల సంఖ్యబీ రీఫండ్‌లు తదితర పూర్తి సమాచారాన్ని అందజేయాలని సూచించింది. ఇండిగో వ్యవహారంపై దర్యాప్తు కోసం డీజీసీఏ ఇప్పటికే నలుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలి అంతరాయాలకు దారితీసిన కారణాలను గుర్తించడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. కమిటీ నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ ఇప్పటికే వెల్లడించింది. డీజీసీఏ ఇప్పటికే ఓసారి ఇండిగో సీఈవోకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకుంది. కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు మరికొంత సమయం కావాలని విమానయాన సంస్థ కోరింది.

## పులి వేషంలో అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యే

**ముంబై:** ఒక ఎమ్మెల్యే పులి వేషంలో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. తన నియోజకవర్గంలో చిరుత పులుల దాడులు పెరుగడంపై ఈ మేరకు నిరసన వ్యక్తం చేశారు. జనంపై చిరుతల దాడి గురించి గత పదేళ్లుగా తాను మొరపెట్టుకుంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మహారాష్ట్రలో ఇటీవీల చిరుతల దాడులు ఎక్కువయ్యాయి. జున్నార్‌లో గత మూడు నెలల్లో చిరుతల దాడుల్లో 55 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. కాగా, ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే శరద్ సోనావానే వినూత్నంగా నిరసన తెలిపారు. పులి మాదిరి దుస్తులు ధరించి ఆ వేషంలో అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా శివసేనకు చెందిన జున్నార్ ఎమ్మెల్యే శరద్ మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అంతటా పెరుగుతున్న చిరుతపులి దాడులపై ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడానికి పులి వేషధారణ డ్రెస్ వేసినట్లు తెలిపారు. మరోవైపు ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి దాదాపు దశాబ్ద కాలంగా తాను ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే శరద్ తెలిపారు. చిరుతపులి దాడులపై రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి ప్రకటించాలని డిమాండ్ చేశారు. '2014 నుంచి నేను ఈ సమస్యను లేవనెత్తుతున్నా. కానీ ప్రభుత్వం నన్ను విస్మరిస్తూనే ఉంది' అని అన్నారు. చిరుతలను బంధించేందుకు రెస్క్యూ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

# ప్రజల కనీస మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం





**నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్10(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి పద్మశాలిపురం కనెక్టింగ్ రోడ్డులోని స్మశానవాటిక ప్రాంతంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా సుమారు రూ.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సివరేజ్ డ్రైనేజ్ పైప్ లైన్ వ్యవస్థ పనులను ఆయన పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా కాలనీ చాలా రోజులుగా దీర్ఘకాలిక సమస్యను శాశ్వత పరిష్కారం కల్పించడం జరిగిందన్నారు.అందరి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.డివిజన్ లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ మేరకు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్,అడికే మహేందర్,బబ్లూ,శ్రీకాంత్ రెడ్డి, లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,కృష్ణ రెడ్డి,రాజ్ కుమార్,రాజవర్ధన్ రెడ్డి,అడికే శివ రామారావు సచిన్ షిండే,రాజేష్,జలమండలి జీఎం సాయి లక్ష్మి,డీజీఎం రేణుక ప్రసాద్ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వై.శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు





**బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జి వై.శ్రీధర్ ని సన్మానించిన నాయకులు**

**రాజేంద్రనగర్,డిసెంబర్10(సూర్యరేఖ)** బీజేపీ గోల్కొండ,గోషా మహల్ జిల్లా ఇంచార్జి, రాజేంద్రనగర్ మాజీ కౌన్సిలర్ వై.శ్రీధర్ ను బుధవారం వివిధ పార్టీల నాయకులు,చిన్న నాటి మిత్రులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.వై.శ్రీధర్ జన్మదినం సందర్భంగా రాజేంద్రనగర్ శ్రీఅయ్యప్ప స్వామి దేవస్థానం అవరణలో అయ్యప్పస్వాముల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. వై.శ్రీధర్ కు కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, మోంద్ర సంగీత గౌరీశంకర్,ఆల్ యూనివర్శిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ ఎం.శ్రీనివాస్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగె వెంకటేశ్. శ్రీధర్ చిన్ననాటి మిత్రులు అప్పరెడ్డిగూడెం భీమయ్య,జి.చిమన్లాల్, చక్రపాణి, శివకుమార్ నల్లింగ్ రమేశ్. కె.విజయ కుమార్.ఈ వేణుగోపాల్,లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బీజేపీ గోల్కొండ గోషా మహల్ జిల్లా ఇంచార్జి వై.శ్రీధర్ ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. అనంతరం వై.శ్రీధర్ మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.

# కలహాల కాపురం కాంగ్రెస్‌ను ఎం చేస్తుందో

**హైదరాబాద్ :** కాంగ్రెస్‌లో కలహాలు కామన్. ఓ నేత అంటే మరో లీడర్‌కు పడదు. ఇంకో నాయకుడి ఎదుగుదలను మరొక నేత డైజెస్ట్ చేసుకోలేరు. ఇక పవర్‌లోకి వచ్చాక ఈ గొడవ ఇంకా ఎక్కువైంది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల వేళ.. ఇంటి పోరు హస్తం పార్టీకి హెడెక్‌గా మారిందట. మరీ ముఖ్యంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నల్గొండ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఆధిపత్య పోరు..సర్పంచ్ ఎన్నికల్లో పోటీనే మార్చేసిందట. ఏ ఊరికి వెళ్లినా కనీసం ఇద్దరు నేతలు కాంగ్రెస్ పార్టీ నుంచే పోటీ ఉండటంతో.. ఎక్కడ తమ పుట్టి మునుగుతుందేమోనని టెన్షన్ పడుతున్నారట హస్తం పార్టీ పెద్దలు.అధికార హస్తం పార్టీకి నల్గొండ జిల్లా కంచుకోట. 12 అసెంబ్లీ సీట్లు ఉంటే ఒక్క సూర్యాపేటలో మినహా మిగతా 11 సీట్లను తన ఖాతాలో వేసుకుంది కాంగ్రెస్ పార్టీ. జిల్లాలో కీలక పదవులన్నీ కాంగ్రెస్ నేతల చేతుల్లోనే ఉన్నాయి. చాలా ముఖ్యమైన పంచాయతీ ఎన్నికల్లోనే హస్తం పార్టీకి అసలు సమస్య వచ్చి పడిందట. ఇన్నాళ్లుగా లీడర్ల మధ్య నడిచిన కోల్డ్ వార్ కాస్త.. వర్గపోరుగా మారి..రచ్చకెక్కి ఇంటిపోరును రోడ్డున పడేస్తుందట. ఇప్పటికే పాత, కొత్తగా విడిపోయిన అధికార పార్టీ నేతలు పార్టీలో కుంపటి పెట్టారట. జరుగుతున్న పరిణామాలు తెలుస్తున్నా..నోరెత్తలేని పరిస్థితుల్లో ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నారని ఆ పార్టీ సీనియర్ లీడర్లే చెబుతున్నారు. ముఖ్యంగా జనరల్ స్థానాల్లో ఇటువంటి ఇంటి పోరు ఎక్కువగా ఉందని అంటున్నారు హస్తం నేతలు.ఆధిపత్య పోరుతో పల్లె పోరు అధికార హస్తం పార్టీకి చెమటలు పట్టిస్తోందట. ఉమ్మడి జిల్లాలో దాఖలైన నామినేషన్లను పరిశీలిస్తే దాదాపు అన్నిచోట్ల పోటీ కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగానే ఉంటోందట. హస్తం పార్టీ లీడర్లే వర్గాలుగా విడిపోయి పోటీ పడుతున్నారట. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఒరిజినల్ కాంగ్రెస్..వలస కాంగ్రెస్ లీడర్ల మధ్య గట్టి ఫైట్ నడుస్తోందట. సీనియర్ కాంగ్రెస్ నేతల అనుచరులు కూడా రంగంలోకి దిగడంతో బుజ్జగింపులు కత్తి మీద సాములాగా మారాయంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు బుజ్జగించినా పెద్దగా ఫలితం ఇవ్వకపోవడంతో తలలు పట్టుకున్నారట.తమ నేతల మధ్య పోటీ ఎక్కడ విపక్షాలకు మేలు చేస్తుందోనన్న టెన్షన్ అధికార పార్టీ నేతల్లో కనిపిస్తోందట. పైకి మాత్రం ఎవరు గెలిచినా తమ పార్టీ వారే కదా అంటున్నప్పటికీ..ఇంటిపోరు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం తాను బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గానికి చెందిన వారు కూడా నామినేషన్లు వేశారట.మొదటి దశ పోలింగ్ జరిగే మెజార్టీ పంచాయతీల్లో దాదాపుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గీయులే బరిలో ఉన్నారట. రాజకీయంగా ప్రభావం చూపే సర్పంచ్ ఎన్నికల్లో మంత్రి అనుచరులు బరిలో నిలవడంతో నకిరేకల్ హస్తం రాజకీయం వేడెక్కుతోంది. మార్కెట్ కమిటీల నియామకం నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం మధ్య గ్యాప్ పెరిగిందనే ప్రచారం బలంగా ఉంది. అటు మంత్రి, ఇటు ఎమ్మెల్యే కావడంతో సీనియర్ నేతలు కూడా తమకు ఎందుకొచ్చిన లొల్లి అని మౌనంగా ఉంటున్నారట.మంత్రి అండ చూసుకొని కొందరు గ్రామ, మండల స్థాయి నేతలు వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే వేముల వీరేశం అసహనంగా ఉన్నారట. మంత్రి కూడా నో డిస్కషన్స్..మన మనుషులు బరిలో ఉండాల్సిందేనని పట్టుబ ట్టడంతో పలు చోట్ల పోటీ తప్పలేదని అంటున్నారు. అటు మంత్రి, ఇటు ఎమ్మెల్యే వ్యూహాలకు పదును పెడుతుండటంతో నకిరేకల్ కాంగ్రెస్ రాజకీయం వేడుక్కుతోంది. ఇక తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గీయులు, దివంగత నేత దామోదర్ రెడ్డి వర్గీయులు పోటా పోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. నియోజకవర్గంలో బరిలో ఉన్నవారిలో ఎక్కువ మంది తమ పార్టీ వాళ్లేనని హస్తం పార్టీ నేతలే చెప్తున్నారు.కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్‌గా విడిపోయిన క్యాడర్..ఎవరికి వారు నామినేషన్లు వేశారు. నియోజకవర్గంలోని 90శాతం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సపోర్టర్సే బరిలో ఉన్నారుట. పలుచోట్ల ముగ్గురు కాంగ్రెస్ మద్ధతుదారులు పోటీలో ఉండటంతో క్యాడర్ తలలు పట్టుకుంటున్నారట. ఓవైపు ఎమ్మెల్యే వర్గం, మరోవైపు దామోదర్ రెడ్డి వర్గంగా విడిపోయి ఎవరికి వారు పోటీ



చేస్తుండడంతో ఎవరికి ఎవరు నచ్చచెప్పాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందట.సూర్యాపేట నియోజకవర్గంలో దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి వర్గంగా విడిపోయి బరిలో నిలిచారు. ఇక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చెందిన హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల్లోనూ పలుచోట్ల సొంత పార్టీ నేతలే పోటీ పడుతుండటం ఆశ్చర్యంగా మారింది. మొదటి నుంచి పార్టీని నమ్ముకొని పనిచేస్తే..రాకరాక ఈ సారి అవకాశం వచ్చిందని..సమీకరణాల పేరుతో కొత్తవారికి టికెట్ ఇస్తున్నారంటూ పాత క్యాడర్ తీవ్ర ఆందోళనకు గురవుతోందట.మిర్యాలగూడలో కూడా పలు గ్రామాల్లో అధికార పార్టీ నేతల మధ్యే హోరాహోరీ పోరు కొనసాగుతోంది. పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికలు కాకపోవడం..ఎవరు గెలిచినా తమ పార్టీనే కదా అన్న ధీమాతో ఎమ్మెల్యేలు పలుచోట్ల పల్లె పాలిటిక్స్ జోలికి పోవడం లేదు. ఎవరు గెలిచినా పార్టీకి నష్టం లేదని ఎమ్మెల్యేలే అంటున్నారట. అయితే ముఖ్యనేతలను నమ్ముకొని పోటీ చేసి ఆర్థికంగా నష్టపోతే తమ పరిస్థితి ఏంటని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారట.మరోవైపు అధికార పార్టీ అన్న తర్వాత ఆశావహులు ఎక్కువగా ఉంటారని కవర్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఇదే అదనుగా వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో తమ మద్ధతుదారులను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ ఉవ్విళ్లూరుతోంది. పలుచోట్ల వామపక్ష పార్టీలతో అవగాహన కుదుర్చుకుంటూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు గులాబీ లీడర్లు.

## స్టార్టప్‌లకు కేంద్రంగా హైదరాబాద్

-మొదటిపేజీ తరువాయి

నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా? లేదా? అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నాను. ఓయూకి వెళ్లే ధైర్యం ఎందుకు చేస్తున్నారని గతంలో నన్ను చాలా మంది అడిగారు. నాది ధైర్యం కాదు.. అభిమానం. మన భవిష్యత్తు ప్రణాళికలు రాసుకునేందుకు ఇక్కడికి వచ్చాను. ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చదిద్దాలనేది నా సంకల్పం.

**ఎంతోమంది ప్రముఖులను ఓయూ అందించింది**

తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు?

**విద్య మాత్రమే ఆత్మగౌరవాన్ని పెంచుతుంది**

నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడుతున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

**చైనాకు కూడా ఇంగ్లిష్ రాదు.. కానీ..**

విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండి” అని రేవంత్ అన్నారు.

**ఓయూకు రూ.వెయ్యికోట్లు.. ఉత్తర్వులు జారీ**

ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ మోసం చేశాడని మండిపడ్డారు. రూ. 2 లక్షల రుణ మాఫీ కావాలంటే రూ. 50 వేల కోట్లు కావాల్సి ఉంటుందన్నారు. రూ. 12 వేల కోట్లతో కేవలం 25 శాతం మందికి మాత్రమే రుణ మాఫీ చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఏమైనాయి సీఎం రేవంత్ రెడ్డి అంటూ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తాము ఇచ్చిన ఉద్యోగాలను నువ్వు ఇచ్చినట్లు చెప్పుకుంటావా? అని సీఎం రేవంత్ రెడ్డిపై ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. అధికారంలోకి వచ్చి.. రెండేళ్లు అయినా ఇంకా అబద్ధాలే చెబుతావా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలు ఇచ్చి.. ఒక్కటీ అమలు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఈ పర్యటనలో ఇన్సురెన్స్ బాండ్లను కేటీఆర్ పంపిణీ చేశారు. 2023 ఏడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఇక పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల ఫలితాలతో ప్రతిపక్షానికి పరిమితమైంది. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ఇచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా.. ఇంకా అమలు చేయడం లేదంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ వరుసగా విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే.

## తెలంగాణలో ఇలా

**హైదరాబాద్ :** తెలంగాణలోనూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 16వ తేదీ దాకా చలి గాలులు వీస్తాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించారు. రాబోయే 7 రోజుల్లో చలిగాలులకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. డిసెంబర్ 10 నుంచి 13వ తేదీ మధ్య చలిగాలులు ఎక్కువగా ఉంటాయన్నారు. తాజాగా ఉదయంపూట అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి.సంగారెడ్డిలో 6.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అసిఫాబాద్ 6.6, ఆదిలాబాద్ 6.8, వికారాబాద్ 7.8, కామారెడ్డి 8.2, నిజామాబాద్ 8.4, మెదక్ 8.4, రంగారెడ్డి 8.4, సిద్దిపేట 8.9, నిర్మల్ 9.0, సిరిసిల్ల 9.2 ఉష్ణోగ్రతలు ఈ ఉదయం నమోదు అయ్యాయి.భాగ్యనగరంలోనూ చలి వణికిస్తోంది. శేరిలింగంపల్లి 8.4, రాజేంద్రనగర్ 10.1, అల్వాల్ 10.6, బీహెచ్ఈఎల్ 10.6, ఆర్సీ పురం 12.2, నేరెడ్‌మెట్ 12.4, చందానగర్ 12.4, కంచన్‌భాగ్ 13.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.జనాలు విపరీతమైన చలి కారణంగా ఎక్కువగా ఇళ్లలోనే ఉండిపోతున్నారు. మంటలకు దగ్గరగా ఉంటున్నారు. ఏఎస్ఆర్ జిల్లాలోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కప్పేసింది. ఉదయంపూట ఎటు వెళ్లలేని పరిస్థితి. పొగమంచుతో దారులు సరిగా కనిపించడం లేదు. ఆదివారం జి మాడుగులలో 5.3 డిగ్రీల సెల్సియస్, ముంచింగిపుట్టులో 7.7 డిగ్రీలు, అరకు వ్యాలీలో 8.9, లంబసింగిలో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చింతపల్లె వద్ద 9.5 డిగ్రీలుగా నమోదైంది. శనివారం రాత్రి, ఆదివారం ఉదయం గడ్డకట్టే పరిస్థితులు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. విశాఖ నగరంలో అత్యల్ప ఉష్ణోగ్రత 17.4 డిగ్రీలకు పడిపోవడంతో ప్రజలు చలిగా భావించారు. శ్రీకాకుళం జిల్లా కళింగపట్నంలో ఆదివారం 15.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా తీరప్రాంతం, రాయలసీమ ప్రాంతాలలో ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రతలు 1 నుంచి 2 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయాయి. రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత తగ్గనున్నట్టుగా వాతావరణ శాఖ అంచనా వేసింది.దిత్వా తుపాను, వర్షపాతం కారణంగా నవంబర్‌లో పర్యాటకుల రాక తగ్గిందని ఏఎస్ఆర్ జిల్లాలోని స్థానికులు తెలిపారు. మళ్లీ పర్యాటక రాక పెరుగుతుందని భావిస్తున్నారు.అంతకుముందు నవంబర్ 19వ తేదీన చింతపల్లెలో ఈ సీజన్‌లో అత్యల్ప ఉష్ణోగ్రత 6.8 డిగ్రీలుగా నమోదైంది. జనవరి 8, 2023లో చింతపల్లెలో 1.5 డిగ్రీల సెల్సియస్‌ని తాకింది. ఉదయం వేళల్లో ప్రయాణికులు ఎటైనా వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొగమంచు కప్పేస్తుంది. రహదారులు కనిపించడం లేదు. రాబోయే రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలపై దృష్టి..**
**అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యం..ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,డిసెంబర్10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రూ.48 లక్షల వ్యయంతో మైలార్ దేవ్ పల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ స్మశానవాటిక వద్ద నిర్మించనున్న సివరేజ్ పైపులైన్ నిర్మాణానికి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు.నియోజకవర్గంలోని కాలనీల్లో,బస్తీలలో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు.ఇప్పటికే ప్రణాళికబద్ధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేయిస్తున్నట్లు తెలిపారు. ఇక ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో వెనక్కు తగ్గేది లేదన్నారు.అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ.. కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి బస్తీ, కాలనీల్లో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి మంచినీరు, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ రోడ్లు,కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వెల్లడించారు. అదేవిధంగా ప్రతి కాలనీ, బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి





**బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆప్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సాదిక్ బిన్ యూసుఫ్**
**పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్10(సూర్యరేఖ)** ప్రజలు బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మొహమ్మద్ సాదిక్ బిన్ యూసుఫ్ ఆయన కేడర్ తో కలిసి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లడుతూ...ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారన్నారు.రాబోయే అన్ని ఎన్నికల్లోనూ ప్రజలు తప్పకుండా ఫలితం అనుభవించడం జరుగుతుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని మూల్యం చెల్లించుకోక తప్పదని వివరించారు.బీఆర్ఎస్ పార్టీపై ఆసక్తితో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అందులో భాగంగా రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మొహమ్మద్ సాదిక్ బిన్ యూసుఫ్ మాట్లడుతూ..ప్రజలు ప్రస్తుత అధికార పార్టీలతో విసిగిపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో ముతయ్యెబ్ ఫిర్దౌస్, మొహమ్మద్ ఫహీమ్ ఫిర్దౌస్, వాహీద్ ఖాన్, సయ్యద్ తబ్రేజ్ మొహమ్మద్ అమీర్, బషారత్ మొహ్యుద్దీన్ మొహమ్మద్ జమీర,మొహమ్మద్ ఇబ్రాహీం మొహమ్మద్ అష్రఫ్,మొహమ్మద్ ఫిరోజ్ మొహమ్మద్ నజీబ్,జాఫర్ ఖాన్,మొహమ్మద్ ఫయ్యాజ్, మొహమ్మద్ ముకర్రం షాబ్,మొహమ్మద్ నదీమ్ మొహమ్మద్ ఇల్యాస్,మొహమ్మద్ సిరాజ్ భాయ్ మొహమ్మద్ ఇల్యాస్ షరీఫ్, మొహమ్మద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో గ్రామాల వారీగా సర్పంచ్ బరిలో 37 మంది

**అత్యధికంగా ఆదిల్ పేటలో 6,త్యల్పంగా పులిమడుగులో ఇద్దరు పోటీ**



**మందమర్రి,డిసెంబర్10(సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీల పరిధిలో వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో కొందరు,స్వచ్ఛందంగా కొందరు ఇలా మండలంలో జరగనున్న మూడోవ విడత ఎన్నికల్లో 37మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ మంగళవారం ముగియడంతో పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించి వారికి గుర్తులు కేటాయించారు. మండలంలో మొత్తం10 గ్రామపంచాయతీ ఉండగా శంకర్ పల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పెరుమాళ్ళ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగతా 9గ్రామ పంచాయతీల పరిధిలో 37మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.అదిల్ పేట గ్రామ పంచాయతీలో అత్యధికంగా ఆరుగురు సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలువగా అత్యల్పంగా పులిమడుగు గ్రామపంచాయతీలో ఇద్దరు మాత్రమే పోటీలో నిలిచారు.పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కాగా మందమర్రి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా ఆదిల్ పేట గ్రామపంచాయతీలో ఆకుల అంజయ్య కొత్రంగి పూర్ణచందర్ గర్భ మల్లేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్,గోదారి చంద్రయ్య నిండుగురి పున్నం అందుగులపేట గ్రామ పంచాయతీలో బైరినేని లక్ష్మి, ముత్యం రమ,రొడ్డ తిరుమల,లౌడం శ్రీలత, బుక్కలగుట్ట గ్రామ పంచాయతీలో గజ్జి గోపాల్,గజ్జి మల్లయ్య,గోసిక ప్రశాంత్,మాసు శ్రీనివాస్ చిర్రకుంట గ్రామ పంచాయతీలో దుర్గం లలిత నీలం మౌనిక, రామటెంకీ విజయశ్రీ రామటెంకీ శ్రీలత, మామిడి గట్టులో అనపర్తి భాగ్య కొం డగోర్ల సుమలత,గజ్జె భాను,సుంకరి దివ్య పొన్నారం గ్రామ పంచాయతీలో దొంద సంపత్, పెంచాల మధు, బత్తుల తిరుపతి,బర్ల కిష్ట స్వామి మాసు సంతోష్ కుమార్,పులిమడుగు గ్రామ పంచాయ తీలో దరావత్ నందిని,భూక్యా బుజ్జి,సారంగపల్లి గ్రామ పంచాయతీలో అసంపల్లి రాజయ్య,బచ్చలి రాములు,అసంపల్లి సంధ్యరాణి, వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో కొట్టే సంపత్ కుమార్, భారతపు తిరుపతి,శీలం సూరమ్మ,సేగ్యం వెంకటేష్,వంజరి వెంకట స్వామిలు సర్పంచ్‌గా బరిలో నిలిచారు.

## శంకర్ పల్లి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పెరుమాళ్ళ వెంకటేష్



**మందమర్రి,డిసెంబర్10 (సూర్యరేఖ):** మందమర్రి మండలంలోని శంకర్ పల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని అదే గ్రామానికి చెందిన పెరుమాళ్ళ వెంకటేష్ ముందుకు రావడంతో పార్టీలకు అతీతంగా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శంకర్ పల్లి గ్రామ సర్పంచ్ పదవి ఎస్టీ జనరల్ కు కేటాయించగా సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో నిలిచిన పెరుమాళ్ళ వెంకటేష్,మేసినేని మేఘన,ధైనేని తిరుపతి,ధైనేని రాజ్ కుమార్ లు నామినేషన్ లు దాఖలు చేయగా నామినేషన్ ల ఉపసంహరణ చివరి రోజు మంగళవారం పోటీలో నిలిచిన మేఘన,తిరుపతి,రాజ్ కుమార్ లు గ్రామంలో పోటీ వద్దంటూ తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో బరిలో నిలిచిన ఏకైక అభ్యర్థి పెరుమాళ్ళ వెంకటేష్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శంకర్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేష్ కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## డీఆర్సీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**నల్లగొండ :** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నాడు ఎన్నికల డీఆర్సీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసారు. గట్టుప్పల్ మండల డీఆర్సీ సెంటర్లో ఉదయమే పరిశీలన చేసారు. మొదటి విడత ఎన్నికలు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టాట్యూటరీ/నాన్ స్టాట్యూటరీ పేపర్లు, ఇంకు, మెటీరియల్ తనిఖీ చేసారు. పి-ఓ డైరీని కచ్చితంగా నింపాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్, ఓటర్ జాబితాపై మార్గదర్శకాలు ఇచ్చారు. టీ-పోల్ అప్లోడ్స్ సమయానికి చేయాలని ఆదేశం ఇచ్చారు. పోలింగ్ స్టేషన్ల వద్ద భద్రతకు పోలీసులతో సమన్వయం చేసుకోవాలి. సమస్యలు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## కండక్టర్ పై దాడి

**జయశంకర్ భూపాలపల్లి** జిల్లా కేంద్రంలోఆర్టీసీ బస్సులో కండక్టర్ పై ప్రయాణికులు దాడి చేసారు. భూపాలపల్లి నుండి హనుమకొండ కు బయలుదేరిన ఎక్స్ ప్రెస్ బస్సు అంబేద్కర్ సెంటర్ లో ప్రయాణికుల కోసం ఆగింది. ఈ నేపథ్యంలో ఫుట్ బోర్డులో నిబడవద్దు అని కండక్టర్ అక్షయ్ ప్రయాణికులకు తెలపడంతో కండక్టర్ తో కొంతమంది ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. గొడవ కాస్త పెద్దది కావడంతో కండక్టర్ పై నలుగురు ప్రయాణికులు దాడి చేసార. దాంతో కండక్టర్ కంటి సమీపంలో స్వల్ప గాయం అయింది. వెంటనే బస్సు డ్రైవర్ ఆర్టీసీ బస్సును ప్రయాణికులతో పోలీస్ స్టేషన్ కు తరలించి దాడి చేసిన వ్యక్తుల పై ఫిర్యాదు చేసారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త దారుణ హత్య

**సూర్యాపేట :** నూతనకల్ (మం) లింగంపల్లిలో దారుణ హత్య జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకుల ముప్పేట దాడికి దిగారు. కర్రలు, రాళ్లతో 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై విచక్షణారహితంగా దాడి చేసారు. ఈ దాడిలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. దాడిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ తోపాటు 15 మంది కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన నేపథ్యంలో పోలీసులు గ్రామంలో మోహరించారు.

## త్వరలోనే ఉద్యోగాల ప్రకటన ఉంటుంది

**హైదరాబాద్ :** ఆర్ట్స్ కాలేజీ వద్దకి వచ్చిన తొలి సీఎంగా రేవంత్ రికార్డు సాధించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. రేవంత్ రావడం తట్టుకోలేక కొంతమంది డిస్ట్రబ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలు బాగు పడడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదు. తమని గద్దె దించారని ఓయూ విద్యార్థులపై బీఆర్ఎస్ కి ఇంకా అక్కసు ఉంది. త్వరలోనే ఉద్యోగాల ప్రకటన ఉంటుంది. రాజకీయ నాయకుల ఉచ్చులో విద్యార్థులు పడకండని అయన అన్నారు.

## టాస్కా ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయండి.

**జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్.**

**జగిత్యాల :** నేడు డిసెంబర్ 11న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ 9వ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయాలని టాస్కా జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,గౌరవ అతిథిగా రాష్ట్ర సంక్షేమ మంత్రి ఆడ్లూరి లక్ష్మన్ కుమార్ లు పాల్గొంటారని,విశిష్ట సీనియర్ సిటీజేన్లకు సన్మానాలు, వయోధికుల హక్కుల పరిరక్షణ పై టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహా రావు,మాజీ ఎమ్మెల్సీ కోదండ రాం,తదితరుల ప్రసంగాలు ఉంటాయన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, పూసాల అశోక్ రావు,ఎమ్.డీ.యాకూబ్,కట్ట గంగాధర్,నక్క ఇంద్రయ్య,కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరసన సెగ

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరసన సెగ తగలింది. సీఎం వాహనం క్యాంపస్‌లోకి ప్రవేశించగానే విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం సొంతంగా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడంపై మండిపడ్డారు.విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్నా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి తన వాహనంపై నుంచి అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. ఇదిలావుంటే సీఎం ఓయూ సందర్శన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడే బారీకేడ్లు ఏర్పాటు చేసి నిరసనకారులను కట్టడి చేశారు

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** కొతపల్లి కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన. మొదటి విడతలో నేడు నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

# పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం

**మానవ హక్కులను హరించడం ప్రమాదకరం..**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్10 (సూర్యరేఖ)** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "మానవ హక్కులుమన భవిష్యత్తు" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు పుడమి ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటపతి రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ...పుడమి ఫౌండేషన్ రాజ్యాంగపు హక్కులను ప్రచారం చేయడంతోపాటు పర్యావరణాన్నికాపాడు కోవడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని,ప్రజలు రాజ్యాంగ విలువల పట్ల కట్టుబడి ఉండాలని రాజ్యాంగ అమలు కోసం హక్కులను హరించి వేసినప్పుడు ప్రజలు ప్రశ్నిస్తూ ముందుకు వచ్చినప్పుడే రాజ్యాంగపు హక్కులను కాపాడు కుంటామని అన్నారు.ప్రధాన వక్తగా పాల్గొన్న మక్తల్ డిప్యూటీ తహసిల్దార్ పుష్పలత మాట్లాడుతూ...మన రాజ్యాంగంలో అత్యున్నతమైన మానవ హక్కులను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు.హక్కుల ఉల్లంఘన జరుగుతే తప్పని సరిగా మాట్లాడాలని లేదా అత్యున్నత న్యాయస్థానాలను ఆశ్రయించాలని పిలుపునిచ్చారు. మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి మాట్లాడుతూ...భారత రాజ్యాంగం హామీ పడ్డ మానవ హక్కులలో ప్రధాన మైనవి జీవించే హక్కు,విద్య హక్కు,ఆరోగ్యంగా ఉండే హక్కు,




ఆత్మగౌరవంగా బతికే హక్కులు ప్రధానమైనవని అన్నారు.ప్రభుత్వాలు మానవ హక్కులను కాలరాయడంలో ముందు కెళ్తున్నాయని, ప్రశ్నించేవారు లేకపోతే హక్కులను కాపాడుకోవడం కష్టమేనని అన్నారు.పేద అట్టడుగు వర్గాలకు విద్యాహక్కు చట్టాన్ని జీవించే హక్కును కాలరాస్తూ ప్రభుత్వాలు విద్య,వైద్య రంగాలను మార్కెట్లో పెట్టి అమ్ముకోవడం ప్రారంభించాయని, దీనిని రాజ్యాంగ వ్యతిరేక మైన చర్యగా చూడాలని అన్నారు.మనిషి జీవించే హక్కును కాలరాసే హక్కు ప్రభుత్వాలకు లేదని దొంగల పేరుతో ఇలా అనేక రకాల ముద్రలు వేసి మనుషులనే ప్రభుత్వాలు చంపివేయడం చట్ట వ్యతిరేకమైన చర్యని మనుషులు ప్రాథమిక హక్కులను హరించడమే అవుతుందని అన్నారు. ఆర్టిఐ సమాచార హక్కు చట్టం నారాయణ మాట్లాడుతూ... మానవ హక్కులను ప్రతి విద్యార్థి తెలుసుకొని ఆహక్కుల సాధన కోసం కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. దేశంలో ఇంకా బాలకార్మికుల వ్యవస్థ బాల్యవివాహాలు, అంటరానితనం కొనసాగడం అంటే మానవ హక్కులను ప్రభుత్వాలు కుట్రపూరితంగా హరించి వేయటమేనని అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కుచట్టం నాయకులు నారాయణ, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, పుడమి ఫౌండేషన్ సభ్యులు శేఖర్, రవికుమార్ అంజి, అశోక్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్10 (సూర్యరేఖ)** ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు అందరు పిఓపి ఓలు.జోనల్ ఆఫీసర్లు,ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టిరూట్ ఆఫీసర్లు తమ ఓటును వినియోగించు కోవడానికి ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఉపయోగించవచ్చని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ)సంచిత్ గంగ్వార్ తెలిపారు.ఫేజ్-3లో డ్యూటీ చేసే ఫేజ్-3లోని మండలాల్లో ఓటువేసే ఉద్యోగులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఈక్రింది వివరాలు గమనించాల్సిందిగా సూచించారు.

**-షరతులు...**

ఫేజ్ 3పోల్ రోజు,అంటే ఈనెల 17వ తేదీ సమయంలో ఎన్నికల విధి మక్తల్ ఊట్కూర్ నర్వా కృష,మాగనూరు-ఈ5 మండలాలు ఓటరుగా నమోదు చేసుకున్నారు.

**-వివరాలు...**

మండలాలుకృషా,మాగనూరు,నర్వ,మక్తల్, ఊట్కూర్ మండలాల ఉద్యోగులు 12వ తేదీ




నుంచి 13వ తేదీ వరకు ఆయా ఎంపీడీవో కార్యాలయంలో తమ ఓటును వినియోగించుకోవాలని తెలిపారు.

**-తప్పనిసరి తీసుకు రావాలిసిన పత్రాలు..**

నింపబడిన ఫారం ఎన్నికల విధినియామకలేఖ ఎపిక్ కార్డ్ (ఓటరు ఐడి),ప్రభుత్వ ఐడీ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించిన తర్వాత,సాధారణ పోల్ రోజున, అంటే ఈ నెల17వ తేదీన ఓటరు ఓటు వేయడానికి అనుమతి ఇవ్వడం జరిగింది.మరిన్ని వివరాల కోసం మీ ఎంపీడీవో లేదా పోస్టల్ బ్యాలెట్ల కోసం నోడల్ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

# బెల్లంపల్లి రూరల్ మండలం బట్వాన్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో టిడిపి అభ్యర్థిగా రామటంకి హరిబాబు





**బెల్లంపల్లి,డిసెంబర్10(సూర్యరేఖ)** బెల్లంపల్లి రూరల్ మండలం బట్వాన్పల్లి గ్రామపంచాయతీ నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున రామటంకి హరిబాబు సర్పంచ్ పదవికి బరిలో దిగారు. యువత ఒక్కసారి ఆలోచించి రాజకీయాల్లోకి రావాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మణిరామ్ సింగ్ పిలుపునిచ్చారు. చదువుకున్న యువత గ్రామాల అభివృద్ధికి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలను బాగు చేస్తేనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని, ప్రజలు తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తానని రామటంకి హరిబాబు తెలిపారు.విద్య,వైద్యం, డ్రైనేజీ వ్యవస్థలో మెరుగులు దిద్దుతానన్నారు.వృద్ధులకు ఇంటి వద్దనే పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు.సోలార్ పవర్ ఏర్పాటు సులభ కాంప్లెక్స్,గ్రంథాలయం అభివృద్ధి రోడ్లు, మ్యాంగో గోదాంల ఏర్పాటు చేస్తానని తెలిపారు. రైతుల ధాన్యాన్ని వారి వద్దకే వెళ్లి కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేస్తానన్నారు.ఆర్టీసీ బస్సు సౌకర్యం,త్రాగునీటి సమస్యల పరిష్కారం,ప్రభుత్వ పథకాల అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతానన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు అభిమానులు కార్యకర్తలు కత్తెర గుర్తుకు ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బట్వాన్పల్లి గ్రామ ప్రజలను కోరారు

## డివిజన్ ప్రజల విజ్ఞప్తులను దశలవారీగా పరిష్కరిస్తా..

**చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్**



**ఉప్పల్,డిసెంబర్10(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు బస్తీల్లోని విజ్ఞప్తులను దశలవారీగా పరిష్కరిస్తానని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో వివిధ కాలనీల బస్తీల అసోసియేషన్ సభ్యులు మరియు బస్తీ వాసులు డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ కి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... డివిజన్ ప్రజల విజ్ఞప్తుల మేరకు వారు కోరిన విధంగా సిసి రోడ్లు,ఓపెన్ నాళాలు,సేవరేజ్ లైన్లు,మరియు మంచినీళ్ల లైన్లో కొరకు వినీత్ పత్రాలు సమర్పించిన వారికి దశలవారీగా అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఆదరించండి నస్కల్ ను అభివృద్ధి చేస్తా..

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్**



**నిజాంపేట,డిసెంబర్10 (సూర్యరేఖ)** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామ సర్పంచ్ గా తనను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి నాతి అంజమ్మ లక్ష్మాగౌడ్ అన్నారు.నాయకులు కార్యకర్తలు,గ్రామస్థులతో కలిసి జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో గ్రామ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లి గ్రామాభివృద్ధికి తోడ్పడుతానన్నారు. గ్రామస్తులు మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

## గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామానికి సేవకుడిలా పని చేస్తా..

**కల్వకుంట బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అందే కొండల్ రెడ్డి**






**నిజాంపేట,డిసెంబర్10 (సూర్యరేఖ)** మండల పరిధిలో కల్వకుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఉంగరం గుర్తుతో మన ముందుకు వస్తున్న అందే కొండల్ రెడ్డి13 సంవత్సరాలుగా మన గ్రామానికి ఎన్నో స్వఛ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఉద్యమ సమయంలో యువతను బలోపేతం చేసి గ్రామంలో ఉద్యమ స్ఫూర్తి నింపి తెలంగాణ సాధనలో తన వంతు పాత్ర పోషించిన నాయకుడు బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి అందే కొండల్ రెడ్డి గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిందని తనదాక విషయం రాగానే దగ్గరుండి తానే ఆసుపత్రికి తీసుకెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.గ్రామంలో దాదాపు అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు వేసేందుకు తన వంతు కృషి చేయడం, అలాగే కల్వకుంట క్రాస్ రోడ్డు వరకు గల బిటి రోడ్డును డబుల్ రోడ్డుగా వేయించడం జరిగింది. క్రాస్ రోడ్ సమీపంలో ప్రయాణికులకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని సొంత డబ్బులతో బస్టాప్ నిర్మాణం చేపట్టి తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు.గ్రామంలో ఎవరికి ఎలాంటి అవసరం ఉన్న కూడా తన సొంత వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయించాడు.కరోనా సమయంలో అందరూ సొంతవాళ్ళు కూడా సహాయం చేయలేని దీనస్థితిలో ఉన్న సందర్భంలో కూడా ఆయన గ్రామంలో కరోనా బాధితులకు పేద కుటుంబాలకు అండగా నిలిచి సొంత డబ్బులతో వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అనేక సేవలు అందించాడు.ఎంతో మంది గ్రామంలో నిరుపేదలకు వివాహాలకు సహాయం చేశాడు. గ్రామంలో ప్రజాసేవకుడిలా పనిచేస్తున్న అందే కొండల్ రెడ్డి,ని గ్రామస్తులు ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తన భర్త గ్రామానికి చేసిన సేవలను ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజలకు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేయాలని ఓటర్ మహాశయులకు మాజీ వైస్ ఎంపీపీ అందే ఇందిరారెడ్డి కోరారు.

# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

స్వేఛ,నిష్పక్షపాతంగా,శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం..
రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ

**మంచిర్యాల,డిసెంబర్10(సూర్యరేఖ)** పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేఛ,నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్,రామగిరి మంథని ముత్తారం05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్ మంచిర్యాల జోన్ పరిధిలో దండేపల్లి,జన్నారం,లక్షెట్టిపేట04 మండలాలలో 81గ్రామపంచాయతీలు,514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్ మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1174,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 538 ఉన్నాయని తెలిపారు.ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు,ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.పెద్దపల్లి జోన్ పరిధిలో04(గోదావరి బ్రిడ్జ్,ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి, గుంపుల)మంచిర్యాల జోన్ పరిదిలో 05 (పారేపల్లిఎక్స్ రోడ్,తాండూర్ ఐబి ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్,గూడెం, ఇందారం)ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్,లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 03కేసులలో రూ.6,84,910 లక్షల నగదు సిజ్,లిక్కర్ సంబందించి 200 కేసులలో 1323 లీటర్లు సిజ్ దాని విలువ రూ.8,57,553 లక్షలు,గంజాయి 03 కేసులు1750 గ్రామ్స్ సిజ్,దాని విలువ రూ.87,000, పిడియస్ రైస్ కేసు 01,17క్వింటాళ్లు సిజ్, దాని విలువ రూ.30,000 కాగా మొత్తం విలువ రూ.16,59, 463 ఉంటుందని తెలిపారు.అలాగే రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 357కేసులలో 781మందిని బైండోవర్ చేయడం జరిగిందని ఇద్దరిపై 01ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి కేసుల నమోదు చేయడం జరిగిందని,35 గన్ లైసెన్లు కలిగినటువంటి 34మంది గన్స్ డిపాజిట్ చేయడం జరిగిందని,01 ట్రాన్స్ఫర్ చేశామని, 30లైసెన్సులు47 గన్స్ బ్యాంకులకు సంబంధించి నవి ఉన్నాయని తెలిపారు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీసీపీ-02,ఏసీపీ -06,సీఐ-30,ఎస్ఐలు - 95,ఏఎస్ఐ /హెడ్ కానిస్టేబుల్-270,కానిస్టేబుల్ - 520, హెూంగార్డ్స్-240,ఆర్మూడ సిబ్బంది-170, క్యూఆర్టి టీమ్స్-72,మిగతా సిబ్బంది -200 సుమారు 1600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు.



కమిషనరేట్ పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని,ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్,సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని,పోలీస్ పికెట్‌లు,మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు.గుంపులుగా తిరగడం గొడవలకు బెదిరింపులకు,దాడులకు పాల్పడడం డబ్బు, మద్యం,బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధమని,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.ప్రజలు శాంతియుతంగా దైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి



**కామారెడ్డి,డిసెంబర్10 (సూర్యరేఖ)** జిల్లా కేంద్రంలో 3 రోబో (రోడ్ ఓవర్ బ్రిడ్జి),ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను దేశ రాజధాని డిల్లీలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్టిలో పెట్టుకొని స్నేహపురికాలనీ నుండి కలెక్టర్ ఆఫీస్ రోడ్ వరకు రైల్వే లైన్ మీదుగా రోడ్డు వేయడానికి కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్టిలో పెట్టుకొని స్నేహపురి కాలనీ నుండి కలెక్టర్ ఆఫీస్ రోడ్ వరకు రైల్వే లైన్ మీదుగా రోబో రోడ్ ఓవర్ బ్రిడ్జి, వికాస్ నగర్ కాలని నుండి ఇస్లాంపూర వరకు రైల్వే లైన్ మీదుగా (రోబో )రోడ్ ఓవర్ బ్రిడ్జి,పాత రాజంపేట రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి,ప్రియ టాకీస్ రోడ్డు నుండి ఇందిరాచౌక్ వరకు రైల్వే స్టేషన్ మీదుగా బ్రిడ్జి పాదచారులు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని కలవడం జరిగిందని అన్నారు.కేంద్ర మంత్రి బ్రిడ్జిల నిర్మాణానికి నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు.త్వరలో రైల్వే అధి కారులు స్థల పరిశీలన చేయాలని కేంద్ర మంత్రి అధికారులకు ఆదేశించారని ఆయన తెలిపారు.

## ఓటు వేసి గెలిపించండి

కాంగ్రెస్ అభ్యర్థి బండి వాణి





**ఖమ్మం,డిసెంబర్10(సూర్యరేఖ) :** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పొంగులేటి శీనన్న అనుచరురాలు,మట్టా రాగమయి,దయానంద్ అభిమానులు,కాంగ్రెస్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బండి వాణి ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు.అందులో భాగంగా బుధవారం గ్రామ ప్రచారం నిర్వహిస్తున్నారు.తనను గ్రామస్తులు ఆదరించి ఓటేసి ఆశీర్వదించాలన్నారు.ఓటర్లను ప్రేమతో ఆప్యాయతతో పలకరిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి పంచాయతీ సర్పంచ్ గా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో గ్రామ ప్రజలు బండి వాణికి బ్రహ్మరథం పట్టారు.చంద్రుపట్ల గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది రాష్ట్రస్థాయిలో అభివృద్ధి పథంలో ఉంచుతారని గ్రామ ప్రజలను కోరారు.

## మరికల్ గ్రామంలో అన్ని ప్రభుత్వ పాఠశాలు పరిశీలించిన జిల్లా విద్యాధికారి

పదవతరగతి విద్యార్థుల కనీస సామర్థ్యాలను పరిశీలించిన.
మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందించాలి..
మధ్యాహ్నభోజన కార్మికుల ఖాతాలో డబ్బులు జమ..
జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్10 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలంలోని పీఎం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలు సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలలో 10వ,తరగతి విద్యార్థుల కనీస సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. రాబోయే10వతరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయుటకై తగు సూచనలు చేయడం జరిగింది.ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థులకు ఎఫ్ఎల్ ఎస్ సర్వేకు సంబంధించి సంసిద్ధతను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూప్రకారం పోషక విలువలతో కూడిన భోజనాన్ని వారానికి మూడు గుడ్లు,మిగిలిన మూడు రోజులు రాగి జావతప్పని సరిగా అందించాలని,వంట ఏజెన్సీకి సూచించారు. అదేవిధంగా ఈనెల వరకు అన్ని రకాల బిల్లులను మధ్యాహ్న భోజన కార్మికుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీఎం బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎంఏ అజీమ్, బాలికల ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు అంజుమ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి,ఉపాధ్యాయులు నరసింహయ్య శివశంకర్ వెంకటమ్మ గీత సత్యనారాయణ మహమ్మద్ జానీ సంతోష సత్యలక్ష్మి మండల సమన్వయకర్త ప్రవీణ్ కుమార్ సిఆర్పి శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీస్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో 3వ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు

**ఉప్పల్,డిసెంబర్10(సూర్యరేఖ)**ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఎ లేఔట్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ ఆలయంలో తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలను స్వస్తిశ్రీ విశ్వవసునామ సంవత్సర మార్గశిర బహుళ సప్తమి గురువారం డిసెంబర్ 11న బహుళఅష్టమి శుక్రవారం 12న త ృతీయ సంవత్సర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.డిసెంబర్ 11న ఉదయం 5:35 ని,లకు సుప్రభాత సేవ అభిషేకం ఉదయం 8-15 నిమిషాలకు గోపూజ యాగశాల ప్రవేశం,దీపారాధన,శ్రీలక్ష్మీగణపతి నవగ్రహ వాస్తు క్షేత్రపాలక యోగిని,అష్టకాలభైరవ మండప ఆరాధన సాయంత్రం 5-00 నుండి అష్ట భైరవహెూమం హారతి తీర్థప్రసాద వితరణ డిసెంబర్12వ తేదీన ఉదయం 5:35కు సుప్రభాతసేవ అభిషేకం 8:15లకు కాలభైరవహోవనము,బలి ప్రధానము,పూరా హుతి, ప్రధాన కలశ సంప్రోక్షణ,ఉదయం 11-15 నిమిషములకు శివపార్వతి కళ్యాణం,బ్రాహ్మణ ఆశీర్వచనము,అన్న ప్రసాద వితరణ సాయంత్రం 5-00 గం,లకు గణపతి ఆరాధన,స్వామివారి పల్లకి సేవ జ్వాలాతోరణం హారతి ఆశీర్వచనం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ.. అత్యధిక సంఖ్యలో భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి దర్శనం చేసుకుని కాలభైరవ ఆశీస్సులు పొందాలని అన్నారు.ఈ సమావేశంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసే వారికి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం తక్కువ..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి,డిసెంబర్10(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఫకీర్ షేక్ బీ (79) వృద్ధారాలికి ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామానికి చెందిన రాజు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండె సంబంధిత వ్యాధులు,కొలస్ట్రాల్, క్యాన్సర్ వంటి వ్యాధులు రావడం జరగదని,ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం వెల్లడి కావడం జరిగిందని అన్నారు.అపోహలు విడనాడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.11వ సారి రక్తదానం చేసిన రాజుకు అభినందనలు తెలియజేశారు.

# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం





**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి..**
**మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎం.పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి**

**నిజాంపేట,డిసెంబర్10(సూర్యరేఖ)** ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మెదక్ జిల్లా నిజాంపేట్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల. శశిధర్ రెడ్డి,నిజాంపేట్ మండల నాయకులతో కలసి బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,వార్డు సభ్యుల గెలుపు కోసం వారి తరఫున మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ...ఎన్నికల ప్రచారంలో ఏ గ్రామానికి వెళ్లినా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి పనులే కనబడుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయాలుగా మారనున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేండ్లు గడుస్తున్నా,ఏఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయలేక పోయిందని విమర్శించారు.నేడు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా,ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజల ఓట్లను దండుకొని ఆ తర్వాత మొండి చేయి చూపిందని విమర్శించారు.అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు.ఎన్నికల్లో వాగ్ధానం చేసిన ఆరు గ్యారంటీలు అమలు చేయని,కాంగ్రెస్ పార్టీకి ఈ సర్పంచ్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి చెప్పాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేసి బారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో నిజాంపేట్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగరాజు,పిఎసిఎస్ చైర్మన్. బాపురెడ్డి,మాజీ కోఆప్షన్ అబ్దుల్ అజిత్ మాజీ సర్పంచ్ తిరుమల్ గౌడ్,మాజీ ఎంపిటిసి వెంకటస్వామి,బీఆర్ఎస్ నాయకులు స్వామిగౌడ్,లచ్చపేట రామగౌడ్, తాడేం మల్లేశం,నాయిని మహేష్ రంజిత్ గౌడ్ మౌరం రాజు నాయిని లక్ష్మణ్,మహమ్మద్ పజిల్ పంపరి శివ,పంపరి రాజశేఖర్,బోప్పరం రాజురెడ్డి రాకేష్ బండారి తిరుమల్ కొమ్మాట చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వసితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..




**కామారెడ్డి,డిసెంబర్10(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో వీక్లీ మార్కెట్ ప్రాంతంలో సర్వేనెంబర్ ఆరులో గత 20 ఏళ్లుగా రేకుల షెడ్లు వేసుకొని నివసిస్తున్న పేద కుటుంబాలకు చెందిన నివాసపు గుడిసెలు షెడ్లను మున్సిపల్ అధికారులు కూల్చివేయడంతో వారు రోడ్డున పడ్డారు. దీంతో జిసిఆర్ ట్రస్ట్ చైర్మన్ టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి స్పందించి వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.కామారెడ్డి నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చిన జిసిఆర్ ట్రస్టు ద్వారా ఆదుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు విజయకుమార్ రెడ్డి శ్రీనివాస్ సుధాకర్,వంశీ, శంకర్రావు గడ్డమీద మహేష్,మామిళ్ళ రమేష్,రంగా రమేష్,మహేష్, బల్ల శ్రీనివాస్ కోటి శ్రీకాంత్,ఆకాష్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమకొండలో ఉద్రిక్తత పరిస్థితులు.



**కామారెడ్డి,డిసెంబర్10 (సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గ దోమకొండ మండల కేంద్రంలో బుధ వారం సాయంత్రం ఉద్రిక్త త పరిస్థితులు నెలకొన్నా యి.సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న ఓ అభ్యర్థి ఓటర్లను మభ్యపెట్టడానికి డబ్బులు పంచుతున్నారని ఆరోపిస్తూ మరో అభ్యర్థి వర్గానికి చెందినవారు ఆందోళనకు దిగారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. అనంతరం సమాచార అందు కున్న జిల్లా పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దోమ కొండ మేజర్ గ్రామపంచాయతీ కావడంతో పోటాపోటీగా ప్రచారం చేశారు.దోమకొండలో ఓ సామాజిక వర్గానికి చెందిన చెందిన నాయకుడు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మరో సామాజిక వర్గానికి చెంది న నాయకుడు బుధవారం సాయంత్రం నుండి డబ్బులు పంపిణీ కార్యక్ర మం చేపట్టినట్టు సమాచారం. కామారెడ్డి నియోజకవర్గంలో ప్రచార సరళి చూస్తే మేజర్ గ్రామపంచాయతీలో అధికార పార్టీకి షాక్ తగలనుంది.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు..**
**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం,డిసెంబర్10(సూర్యరేఖ)** :ఈ నెలలో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈ నెల 11,14,17 వ తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. అందులో ఆధార్ కార్డు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు,ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్,కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డ్,ఫోటోతో కూడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ కుల ధృవీకరణ పత్రాలు,ఇండియన్ పాస్పోర్ట్,ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు,దివ్యాంగుల గుర్తింపు కార్డు పట్టాదార్ పాస్ పుస్తకం,రేషన్ కార్డు,ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం,ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్,ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్. స్మార్ట్ కార్డు,ఎంపీలకు జారీ చేయబడిన గుర్తింపు కార్డులతో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.

## డిసిసి అధ్యక్షునికి సన్మానం..



**కామారెడ్డి,డిసెంబర్10 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చిన కామారెడ్డి నూతన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ను టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి బుధవారం కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.అనంతరం కామారెడ్డి నియోజకవర్గ పార్టీ స్థితిగతులపై చర్చించారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ అంజన్న,నిమ్మ విజయకుమార్ రెడ్డి, శ్రీనివాస్,సుధాకర్,చాట్ల వంశీ శంకర్రావు,గడ్డమీద మహేష్,శ్రీనివాస్ మామిళ్ళ రమేష్,మహేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం,డిసెంబర్10(సూర్యరేఖ):** కల్లూరు ఎన్ఎస్పీ సమీపంలోని శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద అమ్మవారి నాల్గవ వార్షికోత్సవ జాతర సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో (మహా అన్నదానం) కార్యక్రమ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మేరకు కల్లూరు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు భక్తులు, పిల్లలు పెద్దలు, మహిళలు అందరూ వచ్చి అమ్మవారి అన్న-ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

# 13న బొడ్డురాయి నాభిశిల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**14న బొడ్డు రాయికి బోనాల మహోత్సవ వేడుకలు..**



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్10(సూర్యరేఖ)** హైదరాబాద్ కు తలమానికమైన కార్వాన్ తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడ్డి స్టేడియం ప్రాంతంలో భక్తుల పూజలందుకొంటున్న శ్రీబొడ్డురాయి నాభి శిలద్వితీయ వార్షికోత్సవాలు ఈ నెల13,14వ తేదీలలో జరగనున్నాయని తాళ్ళగడ్డ యువజన సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... కార్యక్రమాల వరాలను వివరిస్తూ 13న బొడ్డురాయి నాభిశిల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలల్లో భాగంగా మన గ్రామ పురోహితులు శ్రీఅవదూత శర్మ మరియు శ్రీహరిహర శర్మ పంతులు వంశపారంపర్య ధర్మకర్తల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తేది 13న శనివారం స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిశ్వావసునామ సంవత్సర మార్గశిర బహుళ నవమి,దశమి ఉదయం గణపతి పూజ,పుణ్యాహవాచనం,అఖండ దీపారాధన కంకణం దీక్షాధారణ,ప్రధాన కలశం,వాస్తు యోగిని క్షేత్రపాలక అగ్నిప్రతిష్ఠ,చండీ హెూమం కుంభాభిషేకం పూర్ణాహుతి నీరాజనము మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ,ఋత్విక్ సన్మానం కార్యక్రమంతో పాటు సాయంత్రం 6గంటలకు అన్నప్రసాద వితరణ జరుగునని తెలిపారు.14న ఆదివారం ఉదయం బొడ్డు రాయికి బోనాల ఉత్సవము జరుపడం జరుగుతోందని,కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి,ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా తాళ్ళగడ్డ యువజన సంఘం ప్రతినిధులు కోరారు. ప్రత్యేక విన్నపం.. భక్తులు ఈ కార్యక్రమానికి వస్తురూపం,ధనం రూపంలో విరాళాలు ఇవ్వాలని మనవి చేశారు.

## పోలూ శ్రీనివాస్ సేవాభావానికి ప్రజల అభినందనలు..



**బెల్లంపల్లి,డిసెంబర్10 (సూర్యరేఖ)** పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేసే స్వభావం కలిగిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలూ శ్రీనివాస్కు హనుమాన్ బస్తి 33వ వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు. వార్డులో బోరింగ్ దెబ్బతినడంతో తాగు నీటి సమస్య ఏర్పడిన విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి కొత్త పైపులు,హ్యాండిల్, ఇతర అవసరమైన సామాన్లు తెప్పించి బోరింగ్ మరమ్మత్తులు పూర్తి అయ్యేలా చూసుకున్నారు. దీంతో వార్డు ప్రజలకు వెంటనే ఉపశమనం లభించింది. ప్రజలకు అన్ని విధాలుగా తోడ్పడుతూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే పోలూ శ్రీనివాస్ను ఈసారి కౌన్సిలర్గా చూడాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**నారాయణపేటజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.**
**ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికలు నిర్వహించాలి..**
**ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలి..**





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్10 (సూర్యరేఖ)** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కోస్గి గుండుమల్ మద్దూర్ కొత్తపల్లి, మండలాల్లో ఎన్నికల నిర్వహణను శాంతి యుతంగా పారదర్శకంగా చట్టబద్ధంగా జరిపేందుకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మద్దూరు,కొత్త పల్లి మండలలకు గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందికి మద్దూర్ మండలంలోని షాగార్డెన్ ఫంక్షన్ హాల్ లో కోస్గీ, గుండుమాల్ లో బందోబస్తుకు వచ్చిన పోలీసులకు పంచాక్షరి ఫంక్షన్ హాల్ లో ఎస్పీ భద్రత పరమైన సూచనలు చేశారు.

**పోలీసు ఫోర్స్..**

ఈ నాలుగు మండలాలకు మొత్తం 650మంది పోలీసు ఫోర్స్,02టిఎస్ఎస్పి,బెటాలియన్స్,సిఐడి నుండి వచ్చిన ఫోర్స్ తో బారి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని ఈ నాలుగు మండలాల్లో మొత్తం 67గ్రామ పంచాయతీలు ఉండగా,12ఏకగ్రీవం అయ్యావి అని,మిగతా55 గ్రామపం చాయతీలకు పోలింగ్ నిర్వహణ జరుగుతోందని తెలిపారు. అందులో 13 సమస్యత్మక గ్రామ పంచాయతీలు ఉన్నాయి అని,అందులో 27 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించబడినట్లు ఎస్పీ పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామ పంచాయతీలు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ పోర్స్ తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికలు ఇన్సి డెంట్ ఫ్రీగా నిర్వహించాలని,ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసుఅధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.విధి నిర్వహణలో బాధ్యత రాహితంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే మద్దూరు, కొత్తపల్లిలో మండలాలకు మొత్తం18 రూట్లుగా,కోస్గి, గుండు మాల్ మండలలో 15 రుట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రూట్ మొబైల్ ఆఫీసర్లు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ ఉండాలని గ్రామాలలో గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని,ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం డబ్బులు పంపిణీ రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పోలింగ్ బూత్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ బూత్ వద్ద క్యూలైన్స్ మైంటైన్ చేయాలని ఎలాంటి గొడవలు జరుగకుండా శాంతియుతంగా పోలింగ్ జరిగే విధంగా చూడాలని ఆయన తెలిపారు.పోలింగ్ బూత్ నుండి 200 మీటర్ల వరకు ప్రజలు దూరంగా ఉండాలనీ అత్యవసర మైతే వెంటనే సంబంధిత లోకల్ పోలీసులకు స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ కి సమాచారం ఇవ్వాలని అన్నారు. అందరూ శాంతి యుతంగా ఎన్నికలు నిర్వహించే విధంగా కష్టపడి బాగా పనిచేయాలని సూచించారు.ఎన్నిక సమయంలో ప్రతి పోలీసు అధికారి తన డ్యూటీని పూర్తిగా నిబద్ధతతో నిర్వర్తించి,న్యాయబద్ధంగా నిష్పక్షికంగా పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ముందస్తు చర్యలు తీసుకుని శాంతి భద్రతలను కాపాడడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా,ప్రతి సమస్యాత్మక గ్రామం పోలింగ్ కేంద్రంలో అదనపు ఫోర్స్‌ను మోహరించి మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా భంగం కలిగించే ప్రయత్నం చేస్తే ఎవ్వరినీ విడిచిపెట్టమని అల్లర్లు భయభ్రాంతులు సృష్టించాలని చూస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను ఎవరైనా దెబ్బతీయాలనే ఉద్దేశంతో చుట్టూ తిరిగే వ్యక్తులు గుంపులు ఎవరైనా ఉన్నా వెంటనే అరెస్టులు చేసి కఠినంగా వ్యవహరిస్తాం” అనిస్పష్టం చేశారు. ప్రజలు ధైర్యంగా భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని అనుమానాస్పదంగా కనిపించే కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.ఈ శామవేశంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య మహేష్ లు,సీఐ సైదులు ఎస్సైలు విజయ్ కుమార్ బాలరాజు,పోలీసు అధికారులు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి,ఖర్చుల పరిమితులపై అభ్యర్థులకు అవగాహన





**అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి..**
**తహసిల్దార్ సతీష్ కుమార్**

**మందమర్రి,డిసెంబర్10(సూర్యరేఖ)** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పని సరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ అన్నారు.బుధవారం మండలంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలో సర్పంచ్,వార్డ్ మెంబర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి,ఖర్చుల పరిమితులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ,ఎంపీడీఓ ఎన్.రాజేశ్వర్,సీఐ శశిధర్ రెడ్డి, ఆడిట్ అధికారి రమేష్,లు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిని పోటీ చెయ్యకుండా నిషేధించే అవకాశం ఉంటుందని, అవసరమైతే ఎన్నికల సంఘం వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయొచ్చని,నేరం రుజువైతే జైలు శిక్షా కూడా పడొచ్చని,అందుకే ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా పాటించాలని అన్నారు.డ్యూటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారానికి సంబంధించిన అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు.అనుమతి లేకుండా ప్రచారాలు నిర్వహిస్తే ఎన్నికల నియమాలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద 200 మీటర్ల దూరంలో ఉండాలని అన్నారు.ఎన్నికల ప్రచారం శాంతియుతంగా చేపట్టాలని సోషల్ మీడియాలో ఒకరిని కించపరిచే విధంగా వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా,అసభ్యకర పోస్టులు పెడితే సంబంధిత గ్రూప్ అడ్మిన్లు వెంటనే వాటిని తొలగించాలని,లేని పక్షంలో గ్రూప్ అడ్మిన్లపై చర్యలు తప్పవన్నారు.సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు 5000 పైగా జనాభా ఉంటే రెండు లక్షల వరకు అంతకంటే తక్కువ ఉంటే ఒక లక్షల యాభై వేల వరకు ఎన్నికల ఖర్చులు చేయవచ్చన్నారు.వార్డ్ మెంబర్లు 30వేల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందన్నారు.అభ్యర్థులు నామినేషన్ సందర్భంగా సమర్పించిన బ్యాంకు ఖాతా నుండి ఎన్నికల ఖర్చులు నిర్వహించాలని సూచించారు. ఖర్చుల వివరాలు అభ్యర్థులు వెంటనే సమర్పించాలని లేకుంటే గెలిచిన తర్వాత కూడా ఖర్చులు సమర్పించని అభ్యర్థులపై ఎన్నికల నియమాలను అనుసరించి ఎన్నికను రద్దు చేసే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్, రామక్రిష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్,స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో ఉన్న సర్పంచ్,వార్డ్ మెంబర్ అభ్యర్థులు పాల్గొన్నారు.



## నిజాయితీగా ఓటు వేయండి..

**జనసేన నాయకుడు గుండా సంతోష్ నేత**



**కామారెడ్డి,డిసెంబర్10 (సూర్యరేఖ)** ఎన్నికల సమయంలోనే జనంలోకి వచ్చి డబ్బులు పంచటోళ్లకు ఓట్లు వేయవద్దని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి గుండా సంతోష్ నేత అన్నారు.ఉమ్మడి జిల్లాలో మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో నిజాయితీగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన జనసేన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా డబ్బులు ఆశించకుండా జనం మధ్యలో ఉండే మంచి నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన అన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి..

**ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా**



**కొల్చారం,డిసెంబర్10(సూర్యరేఖ)** కొల్చారం మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలని ఎంపీడీవో రఫిక్ ఉన్నిస బేగం సూచించారు.కొల్చారం మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు.నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ప్రయత్నిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

## మదర్ థెరిస్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన ర్యాలీ..




**మందమర్రి,డిసెంబర్10(సూర్యరేఖ)** స్థానిక ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన కల్పించేందుకు మదర్ థెరిస్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మదర్ థెరిస్సా పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ సర్వీస్ సెక్యూరిటీ ఎన్జిఓ కే.భువనేశ్వరి ఆధ్వర్యంలో పట్టణంలోని జయశంకర్ చౌరస్తాలో విద్యార్థులచే ర్యాలీ చేపట్టారు.అనంతరం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు కే.భువనేశ్వరి మాట్లాడుతూ... రాజ్యాంగం ప్రజలకు సమాజంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవించడానికి హక్కులను విధులను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతీ ఒక్కరూ మానవ హక్కులు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.కుల మత భేదాలు లేకుండా సమానంగా జీవించడానికి మానవ హక్కుల గురించి విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.రాజ్యాంగం మనకు హక్కులతో పాటు విధులను కల్పించిందని, వాటిని అనుసరిస్తూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కూల్సుంపుర ఎసిపి మునావర్ హెడ్ క్వార్టర్ కి అటాచ్



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్10 (సూర్యరేఖ)** కూల్సుంపుర ఎసిపి మునావర్ పై విధినిర్వహణలో అవినీతి,ఆరోపణలు భూవివాదాలు,కేసుల తారుమారుపై విచారణ నివేదికల ఆధారంగా బదిలీ వేటు పడి హెడ్ క్వార్టర్ కి అటాచ్ చేశారు.ఆయన పోలీస్ స్టేషన్ ల వారీగా వసూళ్లకు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసుకున్న అభియోగ స్థానికంగా విమర్శలు వెల్లువెత్తాయి.తన మాట వినని పోలీస్ సిబ్బందిని పరువు తీసేల వ్యవహారంపై సీపీ ఏసీపీపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెడ్ క్వార్టర్ కి అటాచ్ చేశారు.

# కల్వకుంట గ్రామ శివారులో అక్రమ మద్యం పట్టివేత





**నిజాంపేట,డిసెంబర్10(సూర్యరేఖ)** ఒమండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులో బుధవారం ఫ్లయింగ్ స్కాడ్ అధికారి రమ్యశ్రీ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్ పై ఇద్దరు వ్యక్తులు మద్యం కాటన్ బాక్సును తీసుకువెళ్తుండగా వారిని గమనించి పట్టుకుందామని వారు వెంబడించడంతో మార్గమధ్యంలో 48క్వాటర్లు ఉన్న బాక్స్ ను వదిలిపెట్టి పారిపోవడం జరిగింది. అట్టి మద్యం కాటన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీసులకు అప్పగించామని తెలిపారు.ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో అక్రమ మద్యాన్ని సరఫరా చేసినట్లయితే అట్టి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చింతామణి గణేష్ ఆలయం అద్భుతం..

నవరతన్ ఇండోరియా



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్10(సూర్యరేఖ)** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ దేవాలయం ఉజ్జయిని నగరంలోని చింతామణి గణేష్ ఆలయ దర్శనం ఒక అద్భుతం అని శ్రీ పరశు రామ్ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా తెలిపారు.నవరతన్ ఇండోరియా కుటుంభం సమేతంగా వెళ్లి చింతామణి గణేష్ ఆలయ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొల్చారం మండలంలో సర్పంచ్ అభ్యర్థుల ప్రచారాల జోరు..




**కొల్చారం,డిసెంబర్10(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థుల మంగళవారం సాయంత్రం గుర్తులు రావడంతో బుధవారం ఉదయం నుంచి ప్రచారాలు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో బిఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి పార్టీల సర్పంచ్ అభ్యర్థులు ఇండిపెండెంట్లు అభ్యర్థులు ప్రచారాలు జోరుగా నిర్వహించారు. మాకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు చెప్పుకుంటూ ఇంటింటికి తిరుగుతూ వారికి వచ్చిన గుర్తులు చూపిస్తూ మాకు ఓటు వేయండి అభివృద్ధి చేస్తా ఆపదలో ఉంటే ఆదుకుంటా అని ప్రజలకు అహమీలు మీద హామీలు ఇస్తున్నారు.హామీలు సరే కానీ మాకు గ్రామ అభివృద్ధి కావాలని ప్రజలు సర్పంచ్ అభ్యర్థులకు తెలిపారు. కొల్చారం మండలంలోని మండల కేంద్రమైన కొల్చారం చిన్నగనాపూర్,వరిగుంతం సంగయ్యపేట్, రంగంపేట్,పైతర,కోనాపూర్,ఎనగండ్ల, పోతం శెట్టిపల్లి,కిష్టాపూర్,రాంపూర్,సీతారాం తండా, కొంగోడు జలాల్పూర్, అంసాన్పల్లి, అప్పాజీ పల్లి, తుక్కాపూర్,వివిధ గ్రామ పంచాయతీలలో ప్రచారాలు జోరందుకున్నాయి.

## ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నంచంద్



**చెన్నూర్,డిసెంబర్10,(సూర్యరేఖ)**భీమారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో వాడ వాడలా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో ఉంచుతానని తెలిపారు. గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడతానని ప్రజలకు హామీ ఇస్తున్నారు.




గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు.

## గ్రామ సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండి

గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తా..
గ్రామంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తాను..
అభివృద్ధిలో ప్రజలకు అండగా నిలుస్తా..
సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించండి,
మనస్ఫూర్తిగా ఓటు వెయ్యండి..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్10 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ధన్వాడ మండలం, మందిపల్లి గ్రామంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బచ్చం మోల్ల చంద్రశేఖర్ రెడ్డి అను నన్ను సర్పంచ్ గా ప్రజలందరూ ఓటు




వేసి గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా బచ్చం మొల్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ...అధికార కాంగ్రెస్ పార్టీ నారాయణపేట శాసనసభ్యురాలు చిట్టెం పర్నికారెడ్డి బలపరిచిన అభ్యర్థిగా నేను మందిపల్లి గ్రామానికి సర్పంచ్ గా ప్రజలందరూ ఆశీర్వదించి తప్పక గెలిపించాలని,గ్రామంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండ చూస్తానని,అభివృద్ధిలో గ్రామం ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు అండగా నిలుస్తానని, మన గ్రామానికి సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజల కోరారు.

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్** : కొతపల్లి కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన. మొదటి విడతలో నేడు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## నకిలీ వైద్యులపై చర్యలు చేపట్టండి..

ఏసీపీకి మెడికల్ టాస్క్ ఫోర్స్ సభ్యుల వినతి..




**మంచిర్యాల,డిసెంబర్10(సూర్యరేఖ)** మంచిర్యాల ప్రాంతంలో బోగస్ ఆసుపత్రులు,నకిలీ వైద్యుల బెడద తీవ్రతరమైందని,అర్హత లేకుండా వైద్యం చేస్తున్న వైద్యులపై చర్యలు చేపట్టాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్,మెడికల్ టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు బుధవారం మంచిర్యాల ఏసీపి ప్రకాశ్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మెడికల్ టాస్క్ ఫోర్స్ బృందం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మంచిర్యాలలో నకిలీ వైద్యులపై ఇప్పటికే పలు ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు అయినప్పటికీ,తమ క్లినిక్‌లను యథేచ్ఛగా నడుపుతూ ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తున్నారని అన్నారు.వీరిని వెంటనే రిమాండ్‌కు తరలించాలని నేషనల్ మెడికల్ కమిషన్ చట్టంలోని సెక్షన్లు34, 54 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎసిపి నీ కోరామని తెలిపారు.అలాగే పెండింగ్‌లో ఉన్న ఎఫ్.ఐ.ఆర్‌లపై విచారణను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.వీటికి సంబంధించి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఇప్పటికే పోలీసు స్టేషన్‌లో తగిన ఆధారాలను అందజేసిందని తెలిపారు.ఎటువంటి అర్హతలు,లైసెన్సులు లేకుండా ఆధునిక వైద్యాన్ని అభ్యాసం చేస్తున్న వారిని చట్టం ముందుకు తీసుకువచ్చి ప్రజలను వారి బారి నుండి రక్షించడానికి మెడికల్ టాస్క్ ఫోర్స్ కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు యెగ్గన శ్రీనివాస్,వైద్యులు అభిషేక్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి..

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల,డిసెంబర్10(సూర్యరేఖ)**2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల11వ తారీఖున జరగనున్న మొదటి విడత పోలింగ్ లో భాగంగా వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ నిర్వహణను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మొదటి విడతలో జిల్లాలోని జన్నారం,దండేపల్లి,లక్షెట్టిపేట,హాజీపూర్ మండలాలలో సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ క్రమంలో జిల్లాలో గుర్తించిన 24సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు..



**రామయంపేట, డిసెంబర్10 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రజా వీరుడు తెలంగాణ బందూక్ సామాజిక విప్లవ యోధుడు పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పట్టణ ముదిరాజ్ బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ...బ్రిటిష్ వారి పరిపాలనలో కనీసం మాట్లాడడానికి స్వేచ్ఛలేని సమయంలో అటు భూస్వాములను ఇటు జాగరుదారులను తరిమికొట్టి బలవంతంగా వారి దగ్గర డబ్బులను తీసుకొచ్చి పేద ప్రజలకు పంచిపెట్టిన గోప్ప మహనీయుడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండగ సాయన్న ఆశయాలను కొనసాగించేలా బీసీ ముదిరాజ్ బిడ్డలందరూ ముందుకు రావాలన్నారు.ఆయన వర్ధంతి జయంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం ముదిరాజ్,సంఘం యువజన అధ్యక్షులు దేవుని రంజిత్,పోచమ్మల స్వామి,బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు పోచమ్మల గణేష్,పట్టణ అధ్యక్షులు పచ్చుంటి రాము,కోశాధికారి దామోదర్ చారి,బీసీ నాయకులు పోచమ్మ అశ్విని, శ్రీనివాస్,పట్టణ ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హవేలీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల అవగాహనా కార్యక్రమం





అదనపు ఎస్పీ ఎస్.మహేందర్

**మెదక్,డిసెంబర్10(సూర్యరేఖ)** హవేలీఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల మొదటి విడత నేపథ్యంలో,మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మాట్లాడుతూ...పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతి భద్రత పటిష్టంగా ఉండేలా సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఉదయం ప్రారంభం నుండి సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు చేరుకుని,ఓటర్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనించిన వెంటనే సిబ్బంది స్పందించాల్సినట్లు చెప్పారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో స్ట్రైకింగ్ ఫోర్సులు,ఏర్పాట్లు చేపట్టబడినట్టు తెలిపారు.పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి,పార్టీ చిహ్నాలు మొబైల్ ఫోన్లు తీసుకురావడం నిషేధమని మహిళలు,వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఉద్రిక్తత సృష్టించడం గుంపులు గుమికూడడం, ఓటర్లపై ఒత్తిడి చేయడం వంటి చర్యలు జరుగితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే,ఎన్నికల నియమావళి ప్రకారం ఫలితాలు ప్రకటించిన తరువాత విజయోత్సవ ర్యాలీలు నిషేధించబడ్డాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి రంగానాయక్ మెదక్ రూరల్ సీఐ జర్జ్,ఆర్ఐ రామకృష్ణ హవెలిఘనపూర్ ఎసై నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాస్ 538వ జయంతి వేడుకలు







**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్10(సూర్యరేఖ)**కాంగ్వాన్ నియోజకవర్గం పరిధి జియాగూడ డివిజన్ లోని మున్సిపల్ గ్రౌండ్ లో మల్లన్న కురుమ సంఘం అధ్యక్షులు హెఛ్.హనుమాన్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి,మల్లన్న కురుమ సంఘం ఉపాధ్యక్షులు ప్రభు పూజారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ హాలుమాత పరమ పూజ శ్రీరేవన సిద్దేశ్వర శాంతమ్మయ స్వామీజీ,సురేష్ స్వామీజీ,ల పర్యవేక్షణలో ఆదివారం భక్త కనకదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి భక్త కనకదాస్ 538వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాహుల్ హెగ్డే ఐపిఎస్ డిసిపి ట్రాఫిక్ హైదరాబాద్ అతిధులుగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర (సత్యనారాయణ) శ్రీకాంత్,బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు టి.ఉమామహేందర్ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీలు స్వామిసేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మేందర్ పూజారి జె.బాలాజీ.హెఛ్.వైద్యనాథ్,కె.జగన్నాథ్,నరసింహ ,బాబురావు,తుంకుంట అరుణ్ కుమార్,మల్లన్న కురుమ సంఘ అధ్యక్షులు హెచ్.హనుమంత్ ఉపాధ్యక్షులు ప్రభు పూజారి,కే.శివాజీ ప్ర.కార్యదర్శి హెచ్.అమర్నాథ్.జి.రమేష్ తదితర భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అతిధులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలను అందజేయడం జరిగింది.

# ఘనంగా 25వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మందమర్రి,డిసెంబర్10(సూర్యరేఖ)** సింగరేణి సేవా సమితి 25వ వార్షిక ఆవిర్భావ వేడుకలను మందమర్రి ఏరియాలో ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని సింటాస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ 25వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ సంవత్సరం నా చేతుల మీదుగా జరగడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. సింగరేణి సేవా సమితి అనేది సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో నడిచే సామాజిక సేవా సంస్థ అని,సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతకే కాకుండా సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాదాన్యతనిస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎంతోమంది యువతి యువకులకు,మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా వారికి చేయుత నిస్తుందన్నారు. అంతేకాకుండా మహిళలకు కుట్టు శిక్షణ,మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ యువతీ యువకులకు కంప్యూటర్ పోలీస్,ఆర్మీ రిక్రూట్మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి కాళ్లపై వారు నిలబడే విధంగా స్వయం ఉపాధి కల్పిస్తుందని అన్నారు. మహిళలు నేర్చుకొని స్వయంగా తయారు చేసిన ప్రతి వస్తువు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ నాంపల్లి హైదరాబాదులో అమ్ముకునే విధంగా స్టాల్ ను సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిందన్నారు. మహిళలందరూ సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ శంకర్,లేడీస్ క్లబ్ సెక్రటరీ మణి, ట్రెజరర్ కవిత,సేవా సభ్యులు రజిత,సేవ కోఆర్డినేటర్ నెల్సన్,లేడీస్ క్లబ్ సభ్యులు,సేవా సమితి సభ్యులు, ఫ్యాకల్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి వేడుకలు..



**రామయంపేట,డిసెంబర్10(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రజా వీరుడు తెలంగాణ బందూక్ సామాజిక విప్లవ యోధుడు పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పట్టణ ముదిరాజ్ బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ...బ్రిటిష్ వారి పరిపాలనలో కనీసం మాట్లాడడానికి స్వేచ్ఛలేని సమయంలో అటు భూస్వాములను ఇటు జాగరుదారులను తరిమికొట్టి బలవంతంగా వారి దగ్గర డబ్బులను తీసుకొచ్చి పేద ప్రజలకు పంచిపెట్టిన గోప్ప మహనీయుడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండగ సాయన్న ఆశయాలను కొనసాగించేలా బీసీ ముదిరాజ్ బిడ్డలందరూ ముందుకు రావాలన్నారు. ఆయన వర్ధంతి జయంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం ముదిరాజ్,సంఘం యువజన అధ్యక్షులు దేవుని రంజిత్,పోచమ్మల స్వామి,బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు పోచమ్మల గణేష్,పట్టణ అధ్యక్షులు పచ్చుంటి రాము,కోశాధికారి దామోదర్ చారి,బీసీ నాయకులు పోచమ్మ అశ్విని,శ్రీనివాస్ పట్టణ ముదిరాజ్ సంఘం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికారులకు ప్రజలు సహకరించాలి..



**రామాయంపేట,డిసెంబర్10(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం రెండో విడత స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మండల తహసిల్దార్ రజనీకుమారి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో రామాయంపేట మండల వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పోటీ చేస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ అభ్యర్థులు ఎన్నికల ఉల్లంఘనకు ఎవరు పాల్పడకుండా తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎంసీసీ టీమ్స్ పర్యవేక్షణలో ఉన్నాయని తగు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలన్నారు. మీ ఓటు మీ హక్కు సరైన నాయకున్ని ఎన్నుకోని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. త్వరలో జరిగే ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు పూర్తి స్థాయిలో మండల ప్రజలు సహకరించాలని స్పష్టం చేశారు.

## వ్యవసాయ పొలం వద్ద ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య..



**రామాయంపేట,డిసెంబర్10(సూర్యరేఖ)** రామాయంపేట మండలం దామరచెరువు గ్రామానికి చెందిన పిట్ల సాయితేజ (20)సంవత్సరాలు వృత్తిరీత్యా విద్యార్థి ఐటిఐ చదువుకుంటున్నాడు. బుధవారం ఉదయం10 గంటలకు రోజు మాదిరిగా వారి యొక్క వ్యవసాయ పొలానికి వెళ్ళినాడు. ఆ తర్వాత సమయం అందాజా 12:30 నిమిషాలకు మల్లుపల్లి గ్రామానికి చెందిన కురుమ బాబు అనే వ్యక్తి సాయితేజ అనే వ్యక్తి వారి వ్యవసాయ పొలంలో గల గుడిసెలో నైలాన్ త్రాడుతో ఉరివేసుకొని చనిపోయినాడని తెలిపారు. మృతుడు సాయితేజ ప్రేమ విషయంలో ఇతర కారణం చేతనైనను మనస్థాపం చెంది ఉంటాడని తెలిపారు. కురుమ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ సూచించారు.

# షాహి ఎక్స్పోర్ట్స్ మహిళా కార్మికుల మూడవరోజు నిరసన దీక్షకు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ సంపూర్ణ మద్దతు




**కార్మికుల హక్కులు సాధించేవరకు వారి కండగా ఉంటా.. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్**

**ఉప్పల్,డిసెంబర్10 (సూర్యరేఖ)** నాచారం పారిశ్రామిక వాడలోని షాహీ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల నిరసన దీక్ష మూడో రోజు నిరసనకు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ సంపూర్ణ మద్దతు ప్రకటించి అండగా నిలిచారు.మూడో రోజు కూడా కార్మికుల మాద్దతుగా వారి మధ్యలోనే ఉంటూ యాజమాన్యంతో చర్చలు జరిపినప్పటికీ స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం యాజమాన్యం మహిళా కార్మికులపై అసభ్య పదజాలంతో దూశించడం, యాజమాన్యం చేస్తున్న దౌర్జన్యంలపై కార్మిక కమీషనర్,జాతీయ మానవహక్కుల కమిషన్, మహిళా కమిషన్ దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగింది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,తిరుపతి సత్యనారాయణ,తెలంగాణ సంపత్,రాజిరెడ్డి, క్రాంతికుమార్,పుప్పాల వెంకటేష్,రవీంద్ర సాగర్, మంజులవాని,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలియజేశారు.

# పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు




**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 7 స్క్రీన్లు ఏర్పాటు**
**360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు**

**ఖమ్మం,డిసెంబర్10(సూర్యరేఖ)** : గ్రామ పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి జరుగుతున్నాయని వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 1,006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు.ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు,వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో మానిటరింగ్ సెల్ లో 7 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొదటీ విడత పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి,సజావు ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ,కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు,ఈడిఎం దుర్గా ప్రసాద్,టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# మొదటి విడత పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత ఏసీపీ వసుంధర యాదవ్

**ఖమ్మం,డిసెంబర్10(సూర్యరేఖ)** : గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు.మధిర మండలం మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్ కు కేటాయించిన పోలీస్ సిబ్బంది విధివిధానాలపై అవగాహన కార్యక్రమం మధిరలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు.




ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలీస్ కేంద్రాలు,ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలన్నారు.పోలీంగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు.ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ రమేష్,ఎస్సై లక్ష్మి భార్గవి పాల్గొన్నారు.

## నాటికి భారత్‌లో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

2030 నాటికి భారత్‌లో వివిధ వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెడతామని ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ వెల్లడించింది. ఉపాధి కల్పన, వ్యాపార విస్తరణ కోసం ఈ ప్రణాళికలను ప్రకటించింది. దిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమిట్‌లో ఈ ప్రకటన చేసింది. గత 15 ఏళ్లలో భారత్‌లో అమెజాన్ 40 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టింది. భారతదేశ విస్తృత డిజిటల్, ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతి వృద్ధి, ఉద్యోగ సృష్టి లక్ష్యంగా ఈ పెట్టుబడులు ఉంటాయని వెల్లడించింది. అమెజాన్ ఇప్పటివరకు 12 లక్షల వ్యాపారాలను డిజిటలైజ్ చేసిందని, 2024లో సుమారు 2.8 మిలియన్ల మందికి ప్రత్యక్ష, పరోక్ష, సీజనల్ ఉద్యోగాలు లభించాయని పేర్కొంది. 2030 నాటికి అదనంగా 10 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పెట్టుకుంది. "గత 15 ఏళ్లుగా భారత్ డిజిటల్ ప్రయాణంలో భాగమైనందుకు సంతోషంగా ఉంది. మా సంస్థ వృద్ధి.. భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్, వికసిత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. భారత్‌లో చిన్న వ్యాపారాలకు డిజిటల్ మౌలిక సదుపాయాలను అందించడంలో, లక్షలాది ఉద్యోగాలను సృష్టించడంలో, మేడ్ ఇన్ ఇండియాను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే దిశగా మేం భారీగా




పెట్టుబడులు పెట్టాం" అని అమెజాన్‌లో ఎమర్జింగ్ మార్కెట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ అన్నారు. కొత్త పెట్టుబడుల గురించి ప్రకటన చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ప్రతి పౌరుడు ఓటు వేయాలి

**18 రకాల గుర్తింపు కార్డులతో ఓటు వేయొచ్చు**
**జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట,డిసెంబర్10 (సూర్యరేఖ)** : ఈ నెల 11,14,17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.అందులో ఓటర్ కార్డు,ఆధార్ కార్డు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు,ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్,కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డ్,ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు,ఇండియన్ పాస్పోర్ట్,ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు,ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు,దివ్యాంగుల గుర్తింపు కార్డు,పట్టాదార్ పాస్ పుస్తకం,రేషన్ కార్డు,ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం,ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్,ఆర్జీఐ ద్వారా జారీచేయబడిన ఎన్పీఆర్ స్మార్ట్ కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చన్నారు.ఈ అవకాశాన్ని ప్రతిఓటర్ సద్వినియోగించుకోవాలని సూచించారు.

## మా కెసిఆర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి..



**రామాయంపేట,డిసెంబర్10(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణ శివారులోని కెసిఆర్ కాలనీలో బుధవారం సీసీ రోడ్డు పనులు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ...కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ లో ప్రభుత్వం సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసిందన్నారు.దీంతో కాంట్రాక్టర్ కాలనీకి వచ్చి కంకర వేశాడని కంకర వేయడంతోనే కొందరు వ్యక్తులు కావాలని రోడ్డు నాణ్యత సరిగ్గా లేదంటూ అడ్డుకున్నారని ఆరోపించారన్నారు.దీంతో కాంట్రాక్టర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు నిలిపేశారన్నారు.ఈ విషయం తెలుసుకున్న కాలనీవాసులు అంతా ఏకమై తమ కాలనీలో అభివృద్ధి పనులు జరగాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు.తమకు మంజూరైన సీసీ రోడ్డు పనులు తమకే దక్కాలని ఈ పనులు ఏక్కడికి వెళ్ళకూడదన్నారు.అక్కడే ఉన్న కాంట్రాక్టర్ కు తమకు మేము కాలనీవాసులం అండగా ఉంటామని సీసీ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలన్నారు.మా కాలనీకి రోడ్డు సరిగా లేక ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,ప్రభుత్వం అభివృద్ధి పనులు మంజూరు చేసి చేపడితే అడ్డుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.ఇప్పటికైనా కాలనీలోని సీసీ రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు.ఈ విషయమై సంబంధిత అధికారులకు కూడా తెలియజేస్తామని,అంతేకాకుండా ఎమ్మెల్యే రోహిత్ రావుకు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు కూడా సీసీ రోడ్ల విషయమై విన్నవిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బాలమణి ఎల్లాగౌడ్ లద్ద నర్సింలు,చంద్రం స్వామి,నగేష్,రాజయ్య, ఇమ్రాన్,చాంద్ పాషా బాబు మైసగౌడ్,సత్యమ్మ, నరసమ్మ,గీత తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లు బహుమతుల అందజేత



**బెల్లంపల్లి,డిసెంబర్10(సూర్యరేఖ)** :బెల్లంపల్లి పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా కొనసాగుతోంది.మ్యాచ్‌లలో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.సిక్స్‌లు కొట్టిన వారు,వికెట్లు సాధించిన బౌలర్లు,అధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌లకు ప్రత్యేకంగా క్రికెట్ బ్యాట్స్,మెమెంటోలు ఇవ్వడం జరిగింది.టోర్నమెంట్ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య మాట్లాడుతూ..బెల్లంపల్లి యువత క్రీడల వైపు చూపిస్తున్న ఆసక్తి అభినందనీయమని,ఇలాంటి టోర్నమెంట్లు యువత ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు.బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ. క్రీడలు యువతను శారీరకంగా మానసికంగా బలపడేలా చేస్తాయని యూత్ కాంగ్రెస్ యువత అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ..పట్టణంలో యువ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారు. వీరిని ప్రోత్సహించడం యూత్ కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. టోర్నమెంట్‌ను అన్ని వర్గాల యువత ఉత్సాహంగా స్వాగతించడంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య,ఓబీసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# మలయాళంలో దుమ్మురేపుతున్న మమ్ముట్టి 'కళంకావల్'.. 4 రోజుల్లోనే రూ.50 కోట్ల కలెక్షన్స్

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన తాజా చిత్రం 'కళంకావల్' కేరళ బాక్సాఫీస్ వద్ద రికార్డులు స ృష్టిస్తుంది. ఈ సినిమాకు జితిన్ జోస్ దర్శకత్వం వహించగా.. మమ్ముట్టి ఇందులో ప్రతినాయకుడి పాత్రలో నటించగా.. జైలర్ ఫేం వినాయకన్ కథానాయకుడిగా నటించాడు. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే రూ.50 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు చిత్రబ ృందం ప్రకటించింది. ఇందులో మమ్ముట్టి సైకో పాత్రలో కనిపించగా.. మమ్ముక్క నటన హైలైట్ అని ప్రేక్షకులు కామెంట్లు పెడుతున్నారు. ఈ వీకెండ్ పెద్ద సినిమాలేవి బాక్సాఫీస్ వద్ద లేకపోవడంతో ఈ చిత్రం మంచి కలెక్షన్లు రాబడుతుందని సమాచారం.




# హీరోగా టాలీవుడ్ కమెడియన్.. హీరోయిన్‌గా ఏకంగా మిస్ యూనివర్స్..!

తన కామెడీ టైమింగ్‌తో తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తోన్న కమెడియన్ సత్య. బ్రహ్మానందం, అలీ తర్వాత టాలీవుడ్‌కు దొరికిన ఆణిముత్యం ఆయనే. ప్రస్తుతం కమెడియన్‌గా ఫుల్ స్వింగ్‌లో ఉన్న సత్య.. ఇప్పుడు ఏకంగా హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. సత్య నటిస్తోన్న తాజా చిత్రం జెట్లీ. ఇటీవలే ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి రితేశ్ రానా దర్శకత్వం వహించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన హీరోయిన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఇవాళ రియా సింగా పుట్టినరోజు కావడంతో విషెస్ చెబుతూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ మూవీతోనే రియా టాలీవుడ్‌కు పరిచయమవుతోంది. రియా సింగా మిస్ యూనివర్స్ ఇండియా-2024 టైటిల్ విన్నర్ కావడం విశేషం. కమెడియన్ సత్య సరసన ఏకంగా మిస్ యూనివర్స్ హీరోయిన్‌గా కనిపించడంపై టాలీవుడ్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. కాగా.. జైపూర్‌కు చెందిన రియా సింగా గతేడాది మిస్ యూనివర్స్ ఇండియా 2024 టైటిల్‌ను గెలుచుకుంది. అంతేకాకుండా 2024 నవంబర్ 16న మెక్సికోలో జరిగిన మిస్ యూనివర్స్ 2024 పోటీలో ఆమె భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె టాప్ 30 సెమీ-ఫైనలిస్టులలో ఒకరిగా నిలిచింది. మిస్ యూనివర్స్ ఇండియా కంటే ముందు.. ఆమె మిస్ టీన్ ఎర్త్ 2023 టైటిల్‌ను కూడా గెలుచుకుంది.

# హిట్ 4 ఎప్పుడు.. కార్తీ ప్రశ్నకు డైరెక్టర్ శైలేష్ కొలను ఏం చెప్పాడంటే..?

తమిళంతోపాటు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ కార్తీ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వా వాతియార్ నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఉప్పెన ఫేం క ృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబర్ 12న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రమోషనల్ ఈవెంట్‌లో కార్తీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈవెంట్‌కు వచ్చిన హిట్ ఫ్రాంచైజీ డైరెక్టర్ శైలేష్ కొలనును హిట్ 4 ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందని అడిగాడు కార్తీ. దీనికి శైలేష్ కొలను (నవ్వుతూ) స్పందిస్తూ.. నేను ఇంకా స్క్రిప్ట్‌పై పనిచేస్తున్నా. కథ పూర్తి చేసేందుకు మరికొంత సమయం కావాలన్నాడు.





# ఇండస్ట్రీలో అలాంటి అమ్మాయిలు కూడా ఉన్నారు

## నటి యామిని భాస్కర్



సినీరంగంలో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఈ మధ్య చాలా మంది బహిరంగంగా మాట్లాడుతున్నారు. పలువురు హీరోయిన్లు తమకు ఎదురైన వేధింపుల గురించి మీడియాతో పంచుకుంటున్నారు. అంతేకాదు అలాంటి వేధింపులు వస్తే..ఎలా డీల్ చేయాలో కూడా సలహాలు ఇస్తూ.. నూతన నటీనటులుకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా నటి యామిని భాస్కర్ కూడా క్యాస్టింగ్ కౌచ్ గురించి స్పందిచింది. ఇండస్ట్రీలోనే కాదు బయట కూడా ఎదవలు ఉంటారని.. ధైర్యంగా ఎదురుతిరిగితేనే కెరీర్‌లో రాణిస్తామని చెబుతోంది. రభస(2014) చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ తెలుగమ్మాయి.. తొలి చిత్రంతో నటిగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత కాటమరాయుడు, నర్తనశాల, భలే మంచి చౌకబేరమ్, కొత్తగా మా ప్రయాణం ఇలా పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్?గా, హీరోయిన్?గా నటిస్తూ వచ్చింది. నర్తనశాల రిలీజ్ తర్వాత సినిమాలకు బ్రేక్ ఇచ్చిన యామిని.. ఇప్పుడు 'సైక్ సిద్ధార్థ'సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. డిసెంబర్ 12న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో క్యాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడారు. ఇండస్ట్రీలోనే కాదు బయట కూడా కొంతమంది ఎదవలు ఉంటారు. నా కెరీర్ ప్రారంభంలో ఎలాంటి ఇబ్బందులు రాలేదు ఆనీ.. మధ్యలో కొంతమంది తగిలారు. వాళ్లని ఎలా డీల్ చేయాలో అర్థం కాక.. సినిమాలనే వదులుకున్నాను. కొన్నిసార్లు మనల్ని డ్యామినేట్ చేసేవాళ్లు ఉంటారు. మేల్ ఈగో చూపిస్తూ.. అమ్మాయిలను ఇబ్బంది చేస్తుంటారు. అప్పట్లో నాకు కాస్త భయం ఉండేది. వాళ్ల గురించి మాట్లాడలేకపోయా. సైలెంట్‌గా ఉండేదాన్ని. దీంతో అందరూ నాకు యాటిట్యూడ్ అనుకున్నారు. కానీ అలాంటి వాళ్లకు దూరంగా ఉండడం బెటరనీ నేను భావించా. అయితే ఇండస్ట్రీలో అందరూ చెడ్డవాళ్లు అయితే లేరు. కొంతమంది మంచి వాళ్లు కూడా ఉన్నారు. అమ్మాయిలను గౌరవిస్తారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునేవాళ్లు చాలా మందే ఉన్నారు. ఇక కేవలం మగవాళ్లు మాత్రమే ఇబ్బంది పెడతారని నేను చెప్పట్లేదు. ఇక్కడ అమ్మాయిలు కూడా అబ్బాయిలతో ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించేవాళ్లు ఉన్నారు. అవసరానికి వాడుకొని వదిలేసే అమ్మాయిలు కూడా ఇండస్ట్రీలో ఉన్నారు. ఈ రంగంలోనే కాదు ఎక్కడైనా ఇలాంటి వాళ్లు ఉంటారు. మన ప్రవర్తనను బట్టి..మనమేంటో తెలుసుకుంటారు' అని యామిని చెప్పుకొచ్చారు. అలాగే తనకు గ్యాప్ ఎందుకు వచ్చింది? ఆర్ఎక్స్ 100 చాన్స్ ఎందుకు వదులుకోవాల్సి వచ్చింది? తదిరల విషయాలను కూడా సాక్షితో పంచుకుంది. అవి తెలుసుకునేందుకు ఈ వీడియోని చూసేయండి




# అఖండ 2 దెబ్బకి ఇన్ని సినిమాలు వాయిదా పడ్డాయా..

టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్‌లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలక ృష? తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' రేపటి నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ఫ్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్‌ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్‌లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్మస్ సీజన్‌లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్‌కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్‌లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల%--%సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' (%వీశీష్ట్రశ్రీఱ%) ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్ధార్థ్' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్‌కి సిద్ధమైంది.ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్‌లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. బాలయ్య%--%బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ స ృష్టించిన నేపథ్యంతో ఈ సినిమా పై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే వారం ఆలస్యంగా వస్తున్న అఖండ 2 ఈ భారీ హైప్‌ను నిలబెట్టుకుంటుందా? బాక్సాఫీస్ వద్ద అదే స్థాయి తాండవం చేస్తుందా? అన్నది మరో కొద్ది గంటల్లోనే తేలనుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,